SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్ర పత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
3 మాసములు 13—50
నెల చందా 4—50
మే నేజరు.
ఆంధ్ర పత్రిక.

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 146

విజయవాడ, మంగళవారం 26 - 8 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు : 12 పైసలు

ఆనందరీతి నామము
నాన్యతకుపేరొంది లక్షలాదిప్రజలప్రశంసలందిన
వికారాబాది
ఆయుర్వేద మందులు
* అన్నిపాపులలూ దొరకును *
ప్రజలు సీతారామజనరల్ స్టోర్సు, పజమన్ పేటలో కొందురు

సమైక్యత, క్రమశిక్షణ కాపాడాలని కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

సామరస్యంతో కృషి చేయాలని అధ్యక్షునికి, ప్రధానికి విజ్ఞప్తి

చవాన్ రాజీ తీర్మానం ఆమోదంతో పార్టీలో సంక్షోభం పరిష్కారం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

పార్టీలో ఐకమత్యాన్ని, క్రమశిక్షణను కాపాడాలని కాంగ్రెస్ వాదులను కోరుతూ కాంగ్రెసు కార్యవర్గం నేడు రెండు తీర్మానాలను ఆమోదించటం ద్వారా, పార్టీలో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించింది.

సామరస్యంగా వ్యవహరిస్తూ, పార్టీని సుస్థిరం చేయాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

కార్యవర్గం యీ తీర్మానాలను ఆమోదించినట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్‌అలీ పత్రికల వారితో చెబుతూ "ఎవరూ రాజీనామా చేయరు, ఎవరూ బయటికి వెళ్లరు" అని తెలిపారు.

మం' ప్రశ్నకు శ్రీ సాదిక్‌అలీ జవాబిస్తూ, శ్రీ నిజలింగప్ప జారీ చేసిన సంజాయిషీ పత్రికలకు సంబంధించిన అధ్యాయం ముగిసిపోయిందన్నారు.

కార్యవర్గం నేటి సాయంత్రం ఆరున్నర గంటలకు సమావేశమై రెండున్నర గంటలపాటు చర్చించింది.

ఇటీవల పార్టీలో సంభవించిన పరిణామాల పట్ల విచారం వ్యక్తపరుస్తూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీని పత్రికలవారు కలుసుకుని ఎవరెవరైనా చర్య తీసుకునే విషయమై చర్చ జరిగిందా అని ప్రశ్నించగా ఆయన సమాధానమిస్తూ, 'ఎవరెవరైనా చర్య తీసుకోవలసి సంక్షోభం పరిష్కారమైతే కార్యవర్గం తరిగి సమావేశంకాదు' అని చెప్పారు.

ప్రశ్న : 'ఎవరైనా రాజీనామా చేశారా ?'

సాదిక్‌అలీ : 'ఎవరూ రాజీనామా చేయలేదు.'

ప్రశ్న: 'సంజాయిషీకోరుతూ శ్రీ నిజలింగప్ప వ్రాసిన లేఖలను ఉప సంహరించుకున్నారా ?

శ్రీ అలీ : 'ఆ ఘట్టం ముగిసింది.'

ప్రశ్న : 'వోటింగు జరిగిందా ?'

సాదిక్‌అలీ : 'వోటింగు జరిగే అవసరం లేదు. పార్టీలో సంక్షోభం, సమైక్యత ఉండాలని కోరుతున్న తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

కార్యవర్గ సమావేశం నుంచి మొదటగా శ్రీ మొరార్జీదేశాయ్, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ బయటకు వచ్చారు. వీరి తర్వాత శ్రీమతి ఇందిరాగాంధి, ఆ తర్వాత శ్రీ నిజలింగప్ప బయటకు వచ్చారు. వీరిలో ఏ ఒక్కరు ఎట్టి వ్యాఖ్య చేయలేదు.

నేడు కార్యవర్గం సమావేశం ప్రారంభమైన రెండు గంటల తర్వాత కూడా ఆ రహస్య సమావేశం కొనసాగుతూనే ఉంది. ఒక దశలో ఒక పార్టీ గ్రూపు సమావేశం జరుగుతున్న గది దగ్గరకు వెళ్లగా అక్కడ వున్న పత్రికా విలేకరులంతా సమావేశం అలుపెరుగుతుందని, నాయకులు బయటకు రావన్నారనుకొని ప్రధానమంత్రి నివాసానికి తలవులు దగ్గరకు వెళ్లారు. అయితే వారికి ఆశాభంగం అయింది. సమావేశం సమాప్తం కాలేదు.

కార్యవర్గ సభ్యులు సమావేశమవ్వటానికి వస్తుండగా ఎ. ఐ. సి. సి. కార్యాలయం దగ్గర, ఆ కార్యాలయానికి దారి తీసే రోడ్లపైన గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

గం. 6.30 దాటాక రెండు నిమిషాలకు ప్రధాని శ్రీమతి గాంధి వచ్చారు. ఎ. ఐ. సి. సి. ఏబ్బంది సభ్యులు కొందరు "శ్రీమతి గాంధి జిందాబాద్" అని నినాదాలు చేశారు.

ఎ. ఐ. సి. సి. కార్యాలయానికి ముందు శ్రీ అయ్యర్ఘోష్, శ్రీ ఎస్. కె. పాటిల్ వచ్చారు. వారి తర్వాత రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా వచ్చారు.

ఇతర సభ్యులు శ్రీయుతులు దామోదరం సింగ్, కామరాజ్, పి. వెంకటసుబ్బయ్య, పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, మొరార్జీదేశాయ్, కె. సి. అబ్రహాం, కె. బ్రహ్మానందరెడ్డి, ఉమాశంకర్ దీక్షిత్, ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్, జగ్జీవన్‌రామ్‌లు శ్రీమతి గాంధి వచ్చే సమయానికి ముందే చేరుకున్నారు.

దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్, శ్రీ వి. పి. నాయక్ శ్రీ సి. సుబ్రహ్మణ్యం కలసి వచ్చారు.

కాంగ్రెస్ కార్యవర్గంలోని మొత్తం 21 మంది సభ్యుల పేర్లు ఇవి (శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీయుతులు మొరార్జీదేశాయ్, వై. బి. చవాన్, ఎస్. కె. పాటిల్, అయ్యర్ఘోష్, జగ్జీవన్‌రామ్, ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్, కామరాజ్, రామ్‌సుభగ్ సింగ్, ఎం. ఎల్. సుఖాడియా, సి. బి. గుప్తా, హితేంద్రదేశాయ్, వి. పి. నాయక్, బ్రహ్మానందరెడ్డి, పి. సుబ్రహ్మణ్యం, ఉమాశంకర్ దీక్షిత్, వెంకటసుబ్బయ్య, సాదిక్‌అలీ, ఎస్.

(మిగతా 3 వ పేజీలో)

ఢిల్లీలో గట్టి పోలీసు బందోబస్తు

ప్రధానమంత్రిపైన, ఆమె ముఖ్య సహచరులపైన తీసుకోవలసిన క్రమశిక్షణ చర్య పట్ల నిరసన తెల్పేందుకు ఎ.ఐ.సి.సి కార్యాలయం ఎదుట నేడు హామపక్షాలు భారీ ఎత్తున ప్రదర్శనలు జరుపనున్నవనీ' కాంగ్రెసు కార్యవర్గం సమావేశం కాకుండా చేసేందుకు ఆ భవనాన్ని స్వాధీనం చేసుకొనడానికి అవి ప్రయత్నించవచ్చునని నిన్న రాత్రి అందిన వార్తల దృష్ట్యా పోలీసులు ఆ భవన ప్రాంతంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ఎ. ఐ. సి. సి. ఆఫీసువద్ద ధర్నా

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి, ఆమె మంత్రివర్గంలోని మరి కొందరు ఇతరులకు కాంగ్రెసు అధ్యక్షుడు జారీ చేసిన సంజాయిషీ తాఖీదులను ఉపసంహరించుకోవాలని పట్టుపట్టి చేసేందుకు ఢిల్లీ ప్రదేశ్ యువజన కాంగ్రెసు సభ్యులు పలువురు నేడు అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యాలయం ఆవరణలో ధర్నా ప్రారంభించారు.

ఎ.ఐ.సి.సి. కార్యాలయం వెలుపల 144వ సెక్షన్ క్రింద నిషేధపు ఉత్తర్వులు అమలులో ఉన్నందువల్ల వీరు ఆ కార్యాలయం ఆవరణలోనే ధర్నా జరిపారు.

బెంగుళూరు, ఆగస్టు 24 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కన్నడంలో సంతకం చేసిన సర్క్యులర్ ఒకటి ముఖ్యమంత్రి కార్యాలయంలో అందింది.

బిర్లా సంస్థలపై రాజ్యసభలో రగడ

ప్రభుత్వం త్వరలో నిర్ణయంచేసి, సభకు తెలియజేయాలని శ్రీమతి అల్వా ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 25 :

బిర్లా సంస్థల అక్రమాలపై దత్ సంఘం దర్యాప్తు ఫలితాల విషయంలో త్వరగా ఒక నిర్ణయానికి వచ్చి, ఆ నిర్ణయాన్ని "సభకు తెలియజేయవల"సిందని, రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వయొలెట్ అల్వా నేడు రాజ్యసభలో ప్రభుత్వాన్ని ఆదేశించారు.

శ్రీ చంద్రశేఖర్ (కాం.) ధర్మ సందేహంపై రూలింగ్ ఇస్తూ, "ప్రభుత్వం ఎప్పుడో ఒకప్పుడు నిర్ణయం తీసుకోవలసిందేనని, ఆ ఈ నిర్ణయం ఎంత త్వరగా చేస్తే అంత మంచిదని" ఆమె అన్నారు.

ప్రశ్నోత్తరాల కాలం అయిన వెంటనే శ్రీ చంద్రశేఖర్ తమ ధర్మసందేహం తెలుపుతూ, "ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా నిర్ణయాన్ని వాయిదా వేస్తూ, రెక్కలు పసిపూసి మారేడుకాయ చేయడానికి బిర్లా

(మిగతా 4 వ పేజీలో)

తుఫానువల్ల ఆంధ్రలో జరిగిన అస్తి ప్రాణ నష్టం

రాజ్యసభలో కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : ఈ ఏడాది ఆగస్టు 20 నాటి వరకు దేశంలో వివిధ ప్రాంతాలలో సంభవించిన వరదలవల్ల 822 మంది మరణించారని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు నేడు రాజ్యసభలో చెప్పారు.

మేనెలలో ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన తుఫానులో దుర్మరణం పాలయినవారి సంఖ్య కూడా ఇందులో చేరి ఉన్నది.

సభవారికి అందజేసిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో తుఫానువల్ల మరణించినవారి సంఖ్య 743. పశువులు 2,18,341. ప్రజోపయోగకర సర్వీసులకు జరిగిన నష్టం రు. 99.20 కోట్లు.

బీహార్, మైసూరు, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో జరిగిన నష్టం గురించి సమాచారం అందలేదు. ఇతర రాష్ట్రాలలో 115 కోట్ల రూపాయల అస్తి నష్టం సంభవించింది. ఆంధ్రలోను, జమ్ము కాశ్మీర్ లోను 99.7 కోట్ల రూపాయల నష్టం జరిగింది.

ఆంధ్రలో తుఫానువల్ల 227000 హెక్టార్లలో 33.98 కోట్ల రూపాయల పంట నష్టమైంది. ఇతర రాష్ట్రాలలో 550000 హెక్టార్లలో అంటే కోట్ల రూపాయల పంట పోయింది. ఆంధ్రలో 34 కోట్ల రూపాయల విలువ గల గృహాలు, ప్రభుత్వ ఆస్తులు నష్టమైనాయి. ఇతర ప్రాంతాలలో నష్టం విలువ 51 కోట్ల రూపాయలు.

గంగానది వరద నిలోభం విషయమై జనసంఘ్, బీహార్ ఎం.పి. అలోకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులతోను తాను చర్చించదలచుకున్నానని శ్రీ కె.ఎల్. రావు ఆ తర్వాత లోక్‌సభలో చెప్పారు.

69-70 అనుబంధ పద్దులకు లోక్‌సభ ఆమోదం

చర్చలో అవకాశం ఇవ్వనందుకు మితవాద కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 25: 1969—70 సంవత్సర అనుబంధ పద్దులపై ఒక గంట సేపు జరిగిన చర్చలో తమ పార్టీ సభ్యులకు ఎవ్వరికీ అవకాశం ఇవ్వనందుకు నిరసనగా లోక్‌సభనుంచి మితవాద కమ్యూనిస్టుసభ్యులు నేడు వాకౌట్ చేశారు. డి. ఎం. కె. సభ్యులు కూడా లుటే ఆందోళనలో, సభలోనే ఉన్నారు కాని వోటింగులో పాల్గొనలేదు.

మితవాద కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ చేయడానికి ముందు సదరు నిరసనకు ముందు, సభలో ఎలు ఏమి చెప్పినదీ వినిపించ లేదు. చర్చలో పాల్గొనే హక్కు తమ పార్టీవారికి ఉన్నదని వాదిస్తూ మితవాద పార్టీ సభ్యులు శ్రీ రామామనోహర్‌శాస్త్రి, శ్రీ ఇషాక్‌పాంజ్లి, శ్రీ కె. పద్మనాభన్ ఉన్నప్పటికీ తేనె నిలుపుదారు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ జనార్దన పరీడియా వారికి జవాబు ఇచ్చారు. కాని లయన్ చెప్పిన ఏమీ ప్రెస్ గాలరీలో వినిపించలేదు.

రు. 13.12 కోట్లకు గల యీ పద్దులను సభవారు ఆమోదించారు.

పద్దులపై చర్చను స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎ. ఎల్. మీనా ప్రారంభిస్తూ రాజస్థాన్ వ్యాపార కేంద్రం లేకపోవటం, శీఘ్రంగా దానిని పూర్తి చేయాలని కోరారు.

శ్రీ ఎస్. ఎస్. మహేదా (కాం) మాట్లాడుతూ, పేదల పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి ప్రత్యేక సదుపాయాలు తీసికోవాలని కోరారు. ఇందుకుగా ఆ ప్రదేశాలకు గాను విశేష పెట్టుబడులు పెట్టినా చెల్లిస్తున్న రు. 200 కోట్ల విలువ మాత్రకద్రవ్యం పాడవుతుందన్నారు.

శ్రీ కె. ఎల్. గుప్తా (జ. సం) మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వస్థ స్థానం ఆకాశవాణి, "పెద్ద వాణి సంస్థలను ఉపయోగించుకుని ప్రచారాన్ని జరుగుతున్నదని ఆరోపించారు.

శ్రీ వి. వి. గిరి రాష్ట్రపతిగా ఎన్నికయిన రెండవ వారి ఆగస్టు 23న ఢిల్లీలోని శ్రీ వెంకటేశ్వరాలయాన్ని సందర్శించినప్పుడు అక్కడి పూజారులు పూర్ణకుంభంతో గిరి దంపతులకు స్వాగతం పలికినప్పటి ఫోటో.

వెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్‌సహ 34 మంది డిటెన్యూల విడుదల

హైకోర్టు ఉత్తర్వు : అరెస్టుల కారణాలు అస్పష్టంగా వున్నాయని తీర్పు సుప్రీంకోర్టుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయ

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 25 :

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సహా 34 మంది తెలంగాణా డిటెన్యూలను విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు తీర్పు ఉత్తరువు చేసింది.

నేరనిరోధక చట్టం క్రింద నిర్బంధించబడిన తెలంగాణా నాయకుల తరపున దాఖలైన 'హేబియస్ కార్పస్' దరఖాస్తులపై హైకోర్టు నేడు తన తీర్పు ఇచ్చింది.

పై 34 మందిని గత జూన్, జులైలో అరెస్టు చేశారు.

హైకోర్టు మరికొన్ని 'హేబియస్ కార్పస్' దరఖాస్తులను పరిష్కరిస్తూ నిర్బంధంలో ఉన్న మరి పలుగురి వ్యక్తులను కూడా విడుదల చేయాలని ఆదేశించింది.

ఈ అన్ని కేసులలో నిర్బంధానికి కారణాలు అనిశ్చితంగాను, అస్పష్టంగాను ఉన్నాయని కోర్టువారు పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా సుప్రీంకోర్టులో నేడు హాజరు కావడం కోసం శ్రీ చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ ప్రభృతులు ఇప్పుడు ఢిల్లీలో ఉన్నారు.

హేబియస్ కార్పస్ దరఖాస్తుల విచారణ సమయంలో డిటెన్యూలను హాజరు పరచాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దావా వేసింది. ఈ దావాలో శ్రీ చెన్నారెడ్డి ప్రభృతులు తమకు తాము వాదన

మిగతా 2 వ పేజీలో

ఢిల్లీ సెంట్రల్ జైలులో చెన్నారెడ్డి

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : తెలంగాణా నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి మరి 17 మంది ఢిల్లీ సెంట్రల్ జైలులో చట్ట విరుద్ధంగా నిర్బంధంలో ఉన్నారని లోక్‌సభలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ నారాయణరెడ్డి ఆరోపించారు.

వారిని విడుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని సభవారిని కోరారు.

—:o:—

తెలంగాణా ఉద్యమం : ఢిల్లీలో స్త్రీల కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : తెలంగాణా ఉద్యమానికి అనుకూలంగా అభిప్రాయాల సమీకరణకు యిక్కడకు వచ్చిన 26 మంది తెలంగాణా మహిళల బృందం నిన్న పెక్కుమంది రాజకీయ నాయకులను కలుసుకున్నది.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీ నరోత్తమరెడ్డి, శ్రీ చెన్నారెడ్డిల సతీమణులు నాయకత్వం వహించారు. వారు శ్రీమతి సుచేతా కృపలానీ, శ్రీ ఎస్. ఎం. జోషి, శ్రీ మధులిమాయే, శ్రీ వి. కె. కృష్ణమీనన్‌లను కలుసుకున్నారు.

"తెలంగాణా సత్యాగ్రహంపై పోలీసుల అత్యాచారా"లను వారు ఆ నాయకులకు ఎరుక పరిచారు.

ప్రధానికి 350 మంది ఎం. పి. ల సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 25: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని బలపరుస్తున్న అనేకమంది పార్లమెంటు సభ్యులు నేటి సాయంత్రం ఇక్కడి అంతర్‌మంత్రి రోడ్డులోని 4 వ నెంబరు గృహంలో సమావేశమైనారు. సదరు ఇంటికి కొన్ని గజాల దూరంలోనే గల 'కాంగ్రెస్ హౌస్'లో కార్యవర్గం సమావేశం జరుపుకున్నది.

ముగ్దుం కాలధర్మం

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : ప్రముఖ కమ్యూనిస్టు ట్రేడ్ యూనియన్ నాయకుడు, ఉర్దూ కవి శ్రీ ముగ్దుం మొహియుద్దీన్ గుండెపోటు వల్ల నేడిక్కడ మరణించారు.

శ్రీ మొహియుద్దీన్ ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో కమ్యూనిస్టు పక్షం నాయకులు. అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు.

ఢిల్లీలో జరుగుతున్న ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, భారత కమ్యూనిస్టు పార్టీ సమావేశాలలో పాల్గొనడానికి వచ్చినవారు డాక్టర్ రాజ గౌర్‌తో -

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
12-9-69 సంచిక
వినాయక చవితి
హాస్య సంచిక
కొన్ని ఆకర్షణలు
మన హాస్య నటీనటులు
కార్టూన్‌లు
కార్టూన్ గేయాలు
స్వగతాలు
భూమే గుండ్రం
కార్టూనిస్టూ కాలేజి గర్లూ
ఇంకా ఎన్నో ఆకర్షణలతో వెలువడుతుంది !
ఎక్కువ పేజీలు * వెల మామూలే



రు. 500 నుండి రు 12000 వరకు
ఋణము పొందండి
వ్యక్తిగతమీద ఏ వివాహము, వ్యాపారము అవసరాలు, కార్లు, స్కూటర్లు వగైరాలకు 60 నెలలదాకా సులభంగా చెల్లించవచ్చును. ఇంకా ఈ పథకాలలో ఉచిత ఎక్సిడెంట్ ఇన్సూరెన్సు కలదు.
KUBER FINANCE (P) LTD., AMRITSAR.

కావలెను
పలకు రు. 650 జీతము తో ఎక్కువ కమిషన్ పద్ధతి మీద బెస్ట్ అర్బు టరేలు, పెరిగిన్ సూటింగులు, రెడిమేడ్ ఉడువుల, నైలాన్ సాక్సు, షైన్ వగైరాలకు సర్దరు, పెందులకు సేల్సుమెన్ కావలెను. వాంకి నుకు వెంటనే వ్రాయగోరడమైనది.
ARVIND AGENCIES (5
Post Box 1408. Delhi—6

నాణ్యదాల చెల్లింపుపై బ్రాన్ పెనరు
ప్రపంచ ప్రఖ్యాత 'మెడ్-70' రెమ్యాండ్ ఆర్ వర్ల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ గ్యారంటీతో నెలకు రు.10 వంతున చెల్లించుమర్యాదతో పొందండి. ప్రతి గ్రామమునకు ఏజంట్లను నియమించుటకు సంప్రదించుడి.
TELE CENTRE (10)
P.B. 1484, Delhi-6.

మిషనరీ అమ్మకము

మోడి మిషనులు మొదట ఏమీ చెల్లించకుండా, (ఫ్యాక్టరీ ధరలకే) ఏడు ఏండ్ల కాలం నెలవారి/మూడు నెలలు/ఆరు నెలలు/ఏడాది వాయిదాల పద్ధతిన చెల్లించేట్లుగా స్థిరాస్తి హెచ్చుకారీటీలు లేకుండా బ్యాంకు రేట్లు వడ్డీ స్వంత పూచీలు లేకుండా వడ్డీలేకనే సంవత్సరాలు చెల్లించే పద్ధతినూ సరియు 25%, 35%, 50% ముందు చెల్లించే క్వార్టర్ విధానంలోను, ఇంకా అనేక వాయిదాల చెల్లింపు పథకముల ప్రకారమున్నూ లేతలు, వెల్డింగ్ (ట్రాన్స్‌ఫార్మర్లు, డ్రిల్లింగ్, గ్రైండరు, పేంటింగు, కటింగ్, బాండ్‌సా వగైరాలన్నియు పొందవచ్చు. ఇవి శ్రేష్ఠమైనవి! అతి పరమమైనవి!! దక్షిణ ఇండియాలో నేకొండి యంత్రాలు ఏండ్ల తరబడిగా పనిచేస్తున్నాయి!!! 5 ఏండ్ల గ్యారంటీయంత్రాలు పనిచేసే విధానం ఉచితంగా వివరించి పంపుదుము. వెంటనే జాబు వ్రాయండి. MODI AGENCY, 28/A/2 Post office [illegible] adr as—1.

తెనాలి సాంకేతిక సంస్థ సీట్లు సంఖ్య

పెంచుటకోరుతూ శాసన సభ్యులు వినతిపత్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25. [illegible] సభ్యులు మూడవ [illegible] 170 [illegible] తెనాలి [illegible] శ్రీయులు [illegible] (శ్రీ వి. రామిరెడ్డి (ఎల్. యు. వి.) (శ్రీ సి. హెచ్. [illegible] (ఎల్. యు. వి.) [illegible] వినతి పత్రంపై సంతకాలు చేశారు. [illegible] కాలజ్ఞాన [illegible] శ్రీ పట్టాభిరామారావు [illegible] కలసి సురుకు [illegible] వినతి పత్రం సమర్పించారు.

ఈ వినతి పత్రంపై [illegible] గుంటూరు జిల్లాకు చెందిన 11 మంది శాసన సభ్యులు సంతకాలు చేశారు. ప్రతినిధివర్గంలో ఇంకా శ్రీయుతులు, [illegible] నాగయ్య, [illegible] వెంకటరత్నయ్య, తిరుపతి రెడ్డి, కోడి [illegible] రావు, శివరామి రెడ్డి. జత పరచి చూడ వున్నారు.

తమ కోర్కెను వెంటనే పరిశీలించటానికి ఈ విషయంలో పరిశీలన జరుపుటానికి బాలుంట్ డైరెక్టర్ శ్రీ రంగారావును తెనాలి పంపటానికి డైరెక్టరు అంగీకరించినట్లు శ్రీ కోళ్లయు తెలిపారు.

గిరికి తెలంగాణా డిటెన్యూల అభినందన

హైదరాబాద్, ఆగస్టు 25. [illegible] బాద్ జైలులో డిటెన్యూలుగా ఉన్న ఏలూరు తెలంగాణా శాసన సభ్యులు శ్రీయుతులు జి. రాజారావు, ఎం. శ్రీనివాసరావు, పి. గోపాలకృష్ణ రెడ్డి, కె. భూమారెడ్డి గార్లు రాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ వి.వి. గిరిని అభినందించారు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర వాదులను [illegible] పరిశీలించాలని కూడా వీరు సూచించిన [illegible] కోరారు.

శాసనసభ్యులతో సేవసల్ డెమొక్రాటిక్ నాయకుడు శ్రీ పి. రామనాథరావు రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ గిరి [illegible] పోటీలో [illegible] విజయంగా [illegible] ఇది ప్రజాస్వామ్య [illegible] అభినందించారు. తెలిపారు.

శ్రీ గిరి ఎన్నికల నేపథ్యంలో సంఘం [illegible] శ్రీ [illegible] రావు [illegible] ఇది ప్రజాస్వామ్య [illegible] విజయమని [illegible] గురయిన [illegible] శ్రీ గిరి, [illegible] పరిస్థితులలో అధ్యక్షుడవని అభినందించడంలో [illegible] పడ్డారు కలదన్నారు.

హిందుమతుల్లా పదవీస్వీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా నేడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా తమ పదవీబాధ్యతలను తిరిగి స్వీకరించారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి వంతి భాధ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజంట్లు కావలెను.

ఊరు		జిల్లా
కందుకూరు	—	గుంటూరు
నేటిపాలెం	—	,,
అశ్వారావుపేట	—	ఖమ్మంజిల్లా

సంపాదకుడు. ఆంధ్రపత్రిక.

లాటరీ టిక్కెట్లు

రిజిస్టర్డ్ పోస్టు ఖర్చులతో — తమిళనాడు 6 వరుసలు రు. 7/- బొంబాయి 4 వరుసలు రు. 5/- కేరళ 6 వరుసలు రు 7/- ఉత్తరప్రదేశ్ 5 లక్షల 8 వరుసలు రు 9/- 10 రాష్ట్రాల టిక్కెట్లు రు. 10/- అన్ని రాష్ట్రాల లాటరీ టిక్కెట్లు మంచి కమిషన్ మీద మావద్ద లభించును. బ్యాంక్ డ్రాఫ్, లేక ఎం. ఒ. పంపవలెను. వివరాలకు: ఎస్. సుకాల్ శాత్ తెయిన్, 320, తిరువల్లిక్కేణి హైరోడ్, మద్రాసు-5.

మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ మద్రాసు. O. P. No. 613/68.
పిటిషనర్ : పాళ్ళ మ్మాళ్.
రెస్పాండెంట్లు: 1. సి. పి. బి. పి. రంగనాథ్యులు, భూస్వామి & రైస్ మిల్ యజమాని, పి. జుబాంబు, ఏలూరు తాలూ వ. గో. జిల్లా. 2. మద్రాస్ మోటార్ & జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు.
పి. పి. బి. పి. రంగనాథ్యులుకు నోటీసు
పై దావా తేది 30-8-69 కి వాయిదా వేయబడినది. రెస్పాండెంట్ కోర్టుకురానిచో ఈ పిటిషన్ ఎక్పార్టీగా తీర్మానించబడును.
పి. సి. రంగనాథన్, పిటిషనర్ తరపు వకీలు.

ఆక్షనల్ స్టైపెండింగు

ఈ పాటికే Govt. Regd. Authorisation పొందియున్నట్టి ఆక్షనల్ స్టైపెండు సమాన్యత్వపు టెలిఫోన్ ఆపరేటర్స్, టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్లు, వైర్‌లెస్ ఆపరేటర్లు ఉద్యోగములకు టయినింగు పొందుటకు P. U. C., S.S.L.C., H.S.C. & MATRIC (Passed or failed) వారు 1రూ:MO. పంపిన అడ్మిషనుకు ప్రాస్పెక్టస్ పంపబడును. స్కాలర్ షిప్పుకూడ గ్రాంటు చేయబడినవి.
Principal, B, T. & T. T. College Guntur-2. (Govt. Regd)

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్
టెండరు నోటీసు

"II నెల్లూరు నివాసస్థానముల నిర్మాణము నిమిత్తమై ఎస్.ఇ. కార్యాలయం నుండి కేటాయించబడిన భూమిలోనూ కే. కాలనీలోని ఎన్నదగిన ప్రాంతములను బాగుపరుచు" పనిలోగాను అవసరమగు గల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలు వేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి 17—9—69 తేదీ మ. 3—00 గంటల వరకు అందుకొనబడి అదే రోజు మ.3—00 గంటలకు టెండరు కమిటీ వారిచే, హాజరైన టెండరర్ సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పనిచేయు ఏ దినమునందైనను టెండరు సెట్టు ఒక్కటికి రు. 10 (పది రూపాయలు మాత్రం) వంతున ఫైనాన్షియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి (పోస్టల్ మరియు స్టేషనరీ ఖర్చులతో) చెల్లించి పొందిన రశీదుతో దరఖాస్తుతోపాటు జతపరచి పంపి, టిన్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారి నుండి పొందవచ్చును.

టెండరుదారు గడచిన మూడు ఏండ్లలోగా ఇటువంటి పనులు రు. 85,000 విలువకు తక్కువ లేకుండా చేసినట్లు తగిన ఋజువుపుదరఖాస్తుతోపాటు జతపర్చిన పంపవలయును. అట్లు జతపర్చి పంపని యెడల టెండరు ఫారములు జారీ చేయబడవు.

ఎస్టిమేటు మొత్తము : రు. 85,466.

ఎస్. సుబ్బారావు,
చీఫ్ ఇంజనీరు.

వెంకటేశ్వర యూనివర్శిటీ
నోటిఫికేషన్

[illegible] యూనివర్శిటీ యొక్క మెట్రిక్, ప్రీ-యూనివర్శిటీ, బి.ఎ., బి.ఎస్సి., మూడు యేండ్ల డిగ్రీ కోర్సులు, ఆనర్స్, ఓరియంటల్ టైటిల్స్ మరియు మ్యూజిక్ టైటిల్స్ 1969 [illegible] పరీక్షలు తేదీ 29-9-1969 [illegible] ప్రారంభింపబడును. పై పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరములు గల నోటీసు ఆంధ్రప్రదేశ్ గెజిట్ నందు 1969 [illegible] మొదటి వారములో ప్రకటించబడును.

ఇంజనీరింగ్, మెడికల్ మరియు టీచింగు [illegible] ప్రారంభించు తేదీలు తరువాత ప్రకటింపబడును.

అభ్యర్థులకు, వారి హాల్ టిక్కెట్లు, [illegible] టేబిల్స్, అన్ని పరీక్షలకు సంబంధించిన సలహాల కాపీలు అయా పరీక్షా కేంద్రాల ప్రధాన సూపరింటెండెంట్లకు పంపబడును. అభ్యర్థులు పరీక్షలు ప్రారంభించుటకు ముందు అగత్యత వ్యక్తిగా ముందుగనే హాల్ టిక్కెట్లు వగైరాలు తీసికొనవలెను. (అర్థరుతో)

కె. వి. వి. సుబ్బారావు,
రిజిస్ట్రార్,
యూనివర్శిటీ ఆఫీస్.

తిరుపతి, 1-8-69

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజాపనుల శాఖ
టెండరు నోటీసు

[illegible] దిగువ సంతకదారించిన పనికి తీలువేసిన [illegible] పి.డబ్ల్యు.డి. రిజిస్టర్డు క్లాసు [illegible] కంట్రాక్టర్లు వద్దనుండి నిర్ణీత ఫారములో కోరబడుచున్నది.

[illegible] రుడ్డు కంట్రాక్టర్లు సూపరింటెండింగు ఇంజనీరు వాల్తేరు సర్కిలు, విశాఖపట్టణం—2 వారి కార్యాలయమునకు 2—9—69 వ తేదీ సాయంకాలము 4-00 గంటలకు అందునట్లుగా పంపవలెను. అందర్లు అదేరోజున సాయంకాలము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున లేక వారి ఏజెంట్ల సమక్షమునగాని తెరవబడును.

[illegible] సంబంధించిన టెండరు పత్రములకు [illegible] టెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో, పనిచేయు రోజులలో తేది 6—9—69 నుండి 24—9—69 వరకు ప్రతి ఒకటికి రు. 10—30 పైసలు చొప్పున చెలావాదారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీకాకుళం డివిజను, శ్రీకాకుళం వారి పేరుమీదుగా P. W. XXXVII రెవిన్యూ రెవెన్యూలో రసీదు చెల్లించి దానిని టెండరుపత్రములో జతపరచి పంపవచ్చును. చలానా లేని టెండరు పత్రములు పోస్టుద్వారా పంపబడవు.

టెండరు ఫారముల దరఖాస్తులు తేది 2—9—69 లోగా అందునట్లు పంపగలరు. సాధారణముగా తేది 12—9—69 కి చేరిన దరఖాస్తులు అంగీకరించబడవు.

(1) పనిపేరు: శ్రీకాకుళంజిల్లాలో దుమంగివూరు వద్ద కిరండాలబట్టి అనే చోటవున్న నిర్మించుట.

బైనా డిపాజిట్టు: రు. 2875/—.

కాంట్రాక్టు: 2—2.

టెండరు ఫారం ధర: రు. 10—30 పైసలు.

(సం) కె. జగన్నాథరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు
వాల్తేరు సర్కిలు, పి. డబ్ల్యు. డి.
విశాఖపట్టణం—2.

రాజ్యాంగ సవరణ ద్వారా విస్తృతమైన అధికారాలు
తెలంగాణా ప్రాంతీయ సంఘం అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25. తెలంగాణా ప్రాంతంలో అసంపూర్తి సమస్యలకు పరిష్కారం సాధించుటకు మరియు వాతావరణం నెలకొల్పడానికి వీలుగా ప్రజలను ప్రభావితం చేసే రాజకీయ, పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయసంఘం కోరింది.

మిగులు నిధులు 107.13 కొట్ల రూపాయలుండగా పుష్కలమని, ఆ మొత్తాన్ని ఆమోదించి వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రాంతీయ సంఘం కోరింది.

తెలంగాణాలో పరిస్థితిపై ఆగస్టు 21 వ తేదీన జరిపిన సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో ఈ సంఘం పై చర్యలను కోరింది. ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు ఈ తీర్మానాన్ని నేడు పత్రికా విలేకరులకు విడుదల చేశారు.

ఆ తీర్మానం ఇలా పేర్కొన్నది: "ప్రస్తుతం తెలంగాణాలోవున్న పరిస్థితిని గురించి పరిశీలించి, దానికి ఆమోదప్రదమైన పరిష్కారాన్ని ప్రాంతీయసంఘం ముందు వుంచడానికి ప్రాంతీయ సంఘంచే ఏర్పాటు చేయబడిన 21 మంది సభ్యులుగల సంఘం ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో లోపం, తత్ఫలితంగా మిగులు నిధులు ఏర్పడడం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పదవులలో పదవుల కేటాయింపులో అన్యాయాలు, ముల్కీ అభ్యర్థులను కొత్తగా పదవులలో నియమించడంలో అన్యాయాలు ప్రస్తుత ఉద్యమానికి కారణాలుగా పేర్కొంటూ, వివిధ అంశాలలో కలిగిన అన్యాయాలు, ప్రభుత్వ నిర్వహణలో వెనకబాటుకు గా పేర్కొనదగిన ప్రభుత్వ సిబ్బందిని, నిస్సహాయులు గురి చేసినవని, ఈ అన్యాయాలను తొలగించవలసి వున్నదని పేర్కొన్నది.

"కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన పలహా సంఘాలు సిబ్బందిలో అవసరమైన విశ్వాసాన్ని కలిగించడంలో విఫలమైనవని. రాష్ట్రం విభజనవల్ల ఏర్పడిన ఆస్తి సమస్యల విషయంలోను వారి వ్యాయస్పష్ట కోర్కెలను తీర్చడంలో, కేంద్రప్రభుత్వం కూడా విఫలమైన ప్రస్తుత ఆందోళనకు దారి తీసింది.

తెలంగాణా ఉద్యోగుల భయాలను పోగొట్టేందుకు ఎస్. ఆర్. చట్టం ప్రకారం పదవుల నిడుపూపకాల విషయం పరిశీలనకు ఏర్పాటైన పలహా సంఘాలు లోగడ తీసుకున్న నిర్ణయాలన్నింటిని పరిశీలించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని, కేంద్రప్రభుత్వాన్ని ఈ ప్రాంతీయ సంఘం కోరుతున్నది.

ఎస్. ఆర్. చట్టం కిందకు రాని తెలంగాణా సిబ్బంది ఇబ్బందులను పరిశీలించి, వాటి నివారణకు సూచనలు చేయడానికి, సర్వీసుల విలీనం విషయంలో కేంద్రప్రభుత్వం అదే శాలు అమలు జరపని అంశాలను గురించి పరిశీలించడానికి ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని ప్రాంతీయ సంఘం కోరుతున్నది.

ఆ సంఘానికి రిటైర్డు హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షుడుగా వుండాలని, తెలంగాణా ఆంధ్రలకు చెందిన ఇద్దరు సీనియరు ఆఫీసర్లు సభ్యులుగా ఉండాలని లేదా అదనపు ప్రధాన కార్యదర్శి అధ్యక్షుడుగా తెలంగాణా, ఆంధ్రలకు చెందిన ఇద్దరు సీనియర్ ఆఫీసర్లు సభ్యులుగా ఈ సంఘం ఏర్పడాలని సూచిస్తూన్నది. ప్రాంతీయ సంఘం అధ్యక్షునితోసంప్రతించిన అనంతరం ఈ సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చు.

ఇటీవలనే పునర్నిర్మాణం చేయబడిన కేంద్ర—రాష్ట్ర పలహా సంఘం వెంటనే తనపని పూర్తిచేసేట్టు ఆదేశించాలని, ఆ సంఘం చేసిన వివాదాస్పదం కాని సిఫార్సులను వెంటనే అమలు జరపాలని ఈ సంఘం కోరుతున్నది.

తెలంగాణా మిగులు నిధుల నిర్ణయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి ఈ సంఘం వివారం వ్యక్తం చేస్తున్నది.

"రాష్ట్ర ప్రభుత్వం శ్రీ కె. లలిత్ నివేదికపై ప్రాంతీయ సంఘం సమర్పించిన వివేదిక మీద చర్య తీసుకోకుండాను, సమస్య పరిష్కరించకుండాను, భార్గవ సంఘం నియామకానికి దారితీసేట్టు చేసింది.

లోగడ కుదిరిన ఒప్పందాలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతీయ సంఘం తీసుకున్న నిర్ణయాలను తరగ దోరకుండా భార్గవ సంఘం పరిశీలనాంశాలు సవరించవలసి ఉన్నది. అందువల్ల భార్గవ సంఘం తుది నివేదిక వెల్లడించడానికి జాప్యం కావచ్చు.

భార్గవ సంఘం నివేదిక వచ్చేలోగా 14—4—1969న ప్రాంతీయ సంఘం ఆమోదించబడిన విధంగా తాత్కాలిక సంఘం నివేదికలో సూచించిన మిగులు నిధులనురాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి విడుదల చేయాలని ఈ సంఘం సిఫార్సు చేస్తున్నది.

గత 12 సంవత్సరాల కాలంలోను తెలంగాణా ప్రజలకు జరిగిన అన్యాయాలు, వారి ఇబ్బందులను దృష్టికి తీసుకు రావడంలో విద్యార్థులు నిర్వహించిన ప్రముఖ పాత్రను ప్రాంతీయ సంఘం ప్రశంసిస్తూ, దవర్జ న్యాన్ని విడనాడవలసిందిగా వారికి, తెలంగాణా ఆందోళనకారులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నది. లక్ష్య ఇబ్బందులను పరిష్కరించడానికి తమ శాయశక్తులా కృషి చేస్తున్న వాయకులకు అన్ని విషయాలు పదిలి విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని ప్రాంతీయ సంఘం విజ్ఞప్తి చేస్తున్నది. సమస్యలకు చర్యలకు అనుకూలవాతావరణంకల్పించేందుకు వీలుగానేరనిరోధక చట్టం కింద, ఇతరత్రా, తెలంగాణా ఆందోళన సందర్భంలో అరెస్టయిన డిటెన్యూలందరినీ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సంఘం కోరుతున్నది.

ఈ కింద అంశాలను కూడా ప్రాంతీయ సంఘం పరిధిలోనికి తీసుకొని పరిష్కారం చేయవలసిందిగా రాజ్యాంగంలోని 371(1) అధికరణాన్ని లేక దాని కింద జారీ చేయబడిన రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సూచించాలని ఈ సంఘం సిఫార్సు చేస్తున్నది.

ఆ అంశాలు ఇవి: (1) ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన అనంతరం మూడే ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వాల సిబ్బంది సర్వీసుల విలీనం, పదవుల కేటాయింపులు సంబంధించిన సమస్యలు (2) తెలంగాణాలోని రాష్ట్రప్రభుత్వం, ప్రభుత్వానికి సంబంధించిన సంస్థల సర్వీసులలో ఉద్యోగాల విషయంలో తెలంగాణా ప్రాంతపు ప్రజలకు సమానావకాశాలు కల్పించే సూత్రాలు, పద్ధతుల నిర్ణయం, (3) సహకార సంస్థలతో సహా రాష్ట్ర ప్రభుత్వం అధీనంలో గల సంస్థలలో తెలంగాణా ప్రజలకు తగిన ఉద్యోగావకాశాల కల్పన, (4) తెలంగాణా ప్రాంతం ఆదాయ వ్యయాల అంచనాలకు సంబంధించిన వార్షిక ఆర్థిక ప్రకటన, (5) తెలంగాణా ప్రాంతానికి ఆమోదింపబడిన కేటాయింపులలో అభివృద్ధి, ఆర్థిక ప్రణాళిక.

ప్రాంతీయ సంఘం చేసిన సిఫార్సులు, దాని పరిధిలో లేవని ప్రభుత్వం భావిస్తే తప్ప లేనిచో ప్రాంతీయ సంఘం చేసే సిఫార్సులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు జరిగేవిధంగా ఆ సవరణలో ఏర్పాట్లు చేయాలి. ప్రాంతీయ సంఘం పరిధిలో లేవని భావించే అంశాల విషయంలో ముఖ్యమంత్రి దానిని గవర్నర్ పరిశీలనకు నివేదించాలి. ఆయన ప్రాంతీయ సంఘం అభిప్రాయాలు పరిశీలించి ఇచ్చే తీర్పుకు ప్రభుత్వం ప్రాంతీయసంఘం కూడా కట్టుబడి ఉండాలి.

ప్రాంతీయ సంఘం చర్చలు, సిఫార్సులు ప్రజలకు బహిరంగంగా తెలియ జేసేందుకు వీలుగా ప్రాంతీయ సంఘం ఉత్తర్వుసవరించాలి.

నిర్ణయించిన మిగులు నిధులను మామూలు ప్రణాళిక కేటాయింపులో సంబంధంలేకుండా నాన్ప్లాన్ ప్రణాళికలో తెలంగాణా ప్రాంతంలో ఖర్చు పెట్టాలి.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చే ప్రణాళిక సహాయం మాత్రాల ప్రాతిపదికపై ఆంధ్ర—తెలంగాణాల మధ్య ప్రణాళిక కేటాయింపులు నిర్ణయించాలి.

ఇదొక్క, కనీసం అయిదవ ప్రణాళిక అంతానికైనా ఆంధ్ర—తెలంగాణాల మధ్య అసమానతలు కనీస స్థాయికి తగ్గించేందుకువీలుగా తెలంగాణాలో పట్నరాభివృద్ధికి కృషి చేయాలి.

ఏ సంవత్సరంలోనైనా తెలంగాణా ప్రాంతానికి కేటాయించిన నిధులను, తెలంగాణా ప్రాంతంతో సంబంధం లేని ప్రయోజనాలకు మళ్లీ కేటాయించకుండా నిషేధిస్తూ, నిధుల వినియోగ నిబంధనలను సవరించాలి.

తెలంగాణా అభివృద్ధి మిగులు నిధులు, ఉద్యోగాలు మున్నగువాటి విషయంలో వివిధ అంశాలపై దఫదఫాలుగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాంతీయ సంఘం సిఫార్సులు చేసింది. వాటిని సకాలంలో అమలు జరపడంలోరాష్ట్ర ప్రభుత్వం విఫలమయింది. ప్రాంతీయ సంఘం ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఆంధ్రలో సమస్యలు, తెలంగాణాలో తర్కువ ఖర్చుపెట్టడం, తెలంగాణాలో మిగులు నిధులు పేరుతో [illegible] తెచ్చింది.

1956లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు, ప్రాంతీయ సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించకపోవడం వల్ల, [illegible] పెరుగుతూ వస్తున్న పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రధానంగా కారణమని తెలంగాణా ప్రజలలో అభిప్రాయం నెలకొనేందుకు దారి తీసింది.

ప్రస్తుత పరిస్థితులలో అపరిష్కృత సమస్యల పరిష్కారానికిగాను మామూలు పరిస్థితులు నెలకొల్పేందుకు ప్రజల సమస్యలను అర్థంచేసుకోడానికిగాను రాజీనామా చేసి, పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయసంఘం కోరింది.

ప్రస్తుత పరిస్థితులలో అపరిష్కృత సమస్యల పరిష్కారానికిగాను మామూలు పరిస్థితులు నెలకొల్పేందుకు ప్రజల సమస్యలను అర్థంచేసుకోడానికిగాను రాజీనామా చేసి, పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయసంఘం కోరింది.

తెలంగాణాలో పరిస్థితిపై ఆగస్టు 21 వ తేదీన జరిపిన సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో ఈ సంఘం పై చర్యలను కోరింది. ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు ఈ తీర్మానాన్ని నేడు పత్రికా విలేకరులకు విడుదల చేశారు.

ఆ తీర్మానం ఇలా పేర్కొన్నది: "ప్రస్తుతం తెలంగాణాలోవున్న పరిస్థితిని గురించి పరిశీలించి, దానికి ఆమోదప్రదమైన పరిష్కారాన్ని ప్రాంతీయసంఘం ముందు వుంచడానికి ప్రాంతీయ సంఘంచే ఏర్పాటు చేయబడిన 21 మంది సభ్యులుగల సంఘం ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో లోపం, తత్ఫలితంగా మిగులు నిధులు ఏర్పడడం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పదవులలో పదవుల కేటాయింపులో అన్యాయాలు, ముల్కీ అభ్యర్థులను కొత్తగా పదవులలో నియమించడంలో అన్యాయాలు ప్రస్తుత ఉద్యమానికి కారణాలుగా పేర్కొంటూ, వివిధ అంశాలలో కలిగిన అన్యాయాలు, ప్రభుత్వ నిర్వహణలో వెనకబాటుగా పేర్కొనదగిన ప్రభుత్వ సిబ్బందిని, నిస్సహాయులు గురి చేసినవని, ఈ అన్యాయాలను తొలగించవలసి వున్నదని పేర్కొన్నది.

"కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన పలహా సంఘాలు సిబ్బందిలో అవసరమైన విశ్వాసాన్ని కలిగించడంలో విఫలమైనవని. రాష్ట్రం విభజనవల్ల ఏర్పడిన ఆస్తి సమస్యల విషయంలోను వారి వ్యాయస్పష్ట కోర్కెలను తీర్చడంలో, కేంద్రప్రభుత్వం కూడా విఫలమై ప్రస్తుత ఆందోళనకు దారి తీసింది.

తెలంగాణా ఉద్యోగుల భయాలను పోగొట్టేందుకు ఎస్. ఆర్. చట్టం ప్రకారం పదవుల నిడుపూపకాల విషయం పరిశీలనకు ఏర్పాటైన పలహా సంఘాలు లోగడ తీసుకున్న నిర్ణయాలన్నింటిని పరిశీలించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని, కేంద్రప్రభుత్వాన్ని ఈ ప్రాంతీయ సంఘం కోరుతున్నది.

ఎస్. ఆర్. చట్టం కిందకు రాని తెలంగాణా సిబ్బంది ఇబ్బందులను పరిశీలించి, వాటి నివారణకు సూచనలు చేయడానికి, సర్వీసుల విలీనం విషయంలో కేంద్రప్రభుత్వం అదే శాలు అమలు జరపని అంశాలను గురించి పరిశీలించడానికి ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని ప్రాంతీయ సంఘం కోరుతున్నది.

ఆ సంఘానికి రిటైర్డు హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షుడుగా వుండాలని, తెలంగాణా ఆంధ్రలకు చెందిన ఇద్దరు సీనియరు ఆఫీసర్లు సభ్యులుగా ఉండాలని లేదా అదనపు ప్రధాన కార్యదర్శి అధ్యక్షుడుగా తెలంగాణా, ఆంధ్రలకు చెందిన ఇద్దరు సీనియర్ ఆఫీసర్లు సభ్యులుగా ఈ సంఘం ఏర్పడాలని సూచిస్తూన్నది. ప్రాంతీయ సంఘం అధ్యక్షునితోసంప్రతించిన అనంతరం ఈ సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చు.

ఇటీవలనే పునర్నిర్మాణం చేయబడిన కేంద్ర—రాష్ట్ర పలహా సంఘం వెంటనే తనపని పూర్తిచేసేట్టు ఆదేశించాలని, ఆ సంఘం చేసిన వివాదాస్పదం కాని సిఫార్సులను వెంటనే అమలు జరపాలని ఈ సంఘం కోరుతున్నది.

తెలంగాణా మిగులు నిధుల నిర్ణయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి ఈ సంఘం వివారం వ్యక్తం చేస్తున్నది.

"రాష్ట్ర ప్రభుత్వం శ్రీ కె. లలిత్ నివేదికపై ప్రాంతీయ సంఘం సమర్పించిన వివేదిక మీద చర్య తీసుకోకుండాను, సమస్య పరిష్కరించకుండాను, భార్గవ సంఘం నియామకానికి దారితీసేట్టు చేసింది.

లోగడ కుదిరిన ఒప్పందాలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతీయ సంఘం తీసుకున్న నిర్ణయాలను తరగ దోరకుండా భార్గవ సంఘం పరిశీలనాంశాలు సవరించవలసి ఉన్నది. అందువల్ల భార్గవ సంఘం తుది నివేదిక వెల్లడించడానికి జాప్యం కావచ్చు.

భార్గవ సంఘం నివేదిక వచ్చేలోగా 14—4—1969న ప్రాంతీయ సంఘం ఆమోదించబడిన విధంగా తాత్కాలిక సంఘం నివేదికలో సూచించిన మిగులు నిధులనురాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి విడుదల చేయాలని ఈ సంఘం సిఫార్సు చేస్తున్నది.

గత 12 సంవత్సరాల కాలంలోను తెలంగాణా ప్రజలకు జరిగిన అన్యాయాలు, వారి ఇబ్బందులను దృష్టికి తీసుకు రావడంలో విద్యార్థులు నిర్వహించిన ప్రముఖ పాత్రను ప్రాంతీయ సంఘం ప్రశంసిస్తూ, దవర్జ న్యాన్ని విడనాడవలసిందిగా వారికి, తెలంగాణా ఆందోళనకారులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నది. లక్ష్య ఇబ్బందులను పరిష్కరించడానికి తమ శాయశక్తులా కృషి చేస్తున్న వాయకులకు అన్ని విషయాలు పదిలి విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని ప్రాంతీయ సంఘం విజ్ఞప్తి చేస్తున్నది. సమస్యలకు చర్యలకు అనుకూలవాతావరణంకల్పించేందు

ప్రధాని విచారాన్ని వ్యక్తం చేయాలి

చవాన్ సూచన: ఇందిరాగాంధి తిరస్కృతి: కార్యవర్గంలో సిండికేట్ ప్యూహం తెలియని స్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 25

కాంగ్రెసుపార్టీ కేంద్ర కార్యవర్గం నేడు ఇక్కడ జరుగనున్న అతిముఖ్యమైన, క్లిష్టమైన సమావేశంలో ఎలా తాలు ఏవిధంగా వుంటాయో ఇంతవరకు ఇదమిత్థంగా తేలలేదు కాంగ్రెసులోని రెండు ప్రత్యర్థివర్గ 'శిబిరాలలోను' నిన్న ముమ్మరంగా చర్చలు సాగాయి.

శ్రీమతి ఇందిరాగాంధీతో శ్రీ వై. బి. చవాన్ నిన్న జరిపిన సమావేశం సత్ఫలితాలనివ్వలేదని వెల్లడైనది.

పార్టీ సమస్యలకి వ్యతిరేకంగా వ్యవహరించినందుకు 'విచారం' వ్యక్తపరచవలసిందిగా శ్రీ చవాన్ శ్రీమతి గాంధికి సూచించారని, లోగడ కొన్ని సందర్భాలలో ఆగ్రహావేశాలకులోనై 'విచారం' నెలబుచ్చారని ఉటంకించినట్లు తెలియవచ్చింది.

శ్రీ చవాన్ చేసిన సూచనను శ్రీమతి గాంధి నిరాకరించారని, రెండు జరిగిన కార్యవర్గ సమావేశంలో బృందంగా వ్యవహరించవలసిందిగా తెలుస్తున్నది.

ఇటీవల జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో వోటింగు స్వేచ్ఛ కోరిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే సమస్య పై చర్చించడానికి కార్యవర్గం సమావేశమవుతున్నది.

నిన్న రాత్రి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హోమాయాంత్రి శ్రీ వై. బి. చవాన్ కలుసుకుని అతి ముఖ్యమైన చర్చలు జరిపినట్లు తెలియవచ్చింది. శ్రీ చవాన్ ప్రస్తుతం పార్టీలో నెలకొన్న తీవ్ర సంక్షోభాన్ని పరిష్కరించడానికి మధ్యవర్తి పాత్ర నిర్వహిస్తున్నారు. శ్రీ చవాన్ నిన్న కొంతమంది ముఖ్యమంత్రులను కలుసుకుని సంభాషణలు జరిపారు. ఈ ముఖ్యమంత్రులు నేడు కార్యవర్గ సమావేశానికి హాజరవుతున్నారు.

'సిండికేట్' ఇంతవరకు తన వ్యూహాన్ని సిద్ధం చేయనట్లు కనబడుతున్నది.

వోటింగు స్వేచ్ఛ కోరిన వారిని అదిశం సించే తీర్మానం ముసాయిదాను 'సిండికేట్' వర్గీయులు ఇంతవరకు తయారుచేయక పోవడమే ఇందుకు కారణంగా భావించబడుతున్నది. నేడు ఇక్కడకు రానున్న శ్రీ దాసరాజు కోసం వారు వేచివున్నట్లు తెలుస్తున్నది.

నిన్న శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని సంభాషణలు జరిపిన ముఖ్యులలో శ్రీయుతులు గుల్జారీలాల్ నందా, ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, దినేష్‌సింగ్, ఉత్తరప్రదేశ్ సి. పి. సి. అధ్యక్షుడు కమలాపతి త్రిపాఠీలు వున్నారు.

శ్రీ దినేష్‌సింగ్, శ్రీ త్రిపాఠీలు కలిసి వెళ్ళి ప్రధానిని కలుసుకున్నారు. వీరు గాక పెక్కు మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు నిన్న ఉదయం బృందాలుగా వెళ్ళి ప్రధానిని కలుసుకుని తమ మద్దతు ప్రకటించారు.

శ్రీ మనుభాయ్‌షేలత్ ఇంటిలో 'సిండికేట్' మద్దతుదారులు సమావేశమై వోటింగు స్వేచ్ఛ కోరిన వారిపై క్రమశిక్షణచర్యలు తీసుకోవాలని కోరుతున్న తీర్మానాన్ని ఆమోదించారు.

కాంగ్రెసు కార్యవర్గం ప్రధాని ప్రభృతులపై చర్య తీసుకోవడంలో విఫలమైతే తాము తమ ఇష్ట వర్తన రీతిని వ్యవహరించగలమని వీరు హెచ్చరించారు.

శ్రీ నిజలింగప్పను నిన్న కలుసుకుని సంభాషణలు జరిపిన వారిలో శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ అతుల్యఘోష్‌లు వున్నారు.

పామరస్య సాధనలో కొత్త పరిణామాలేవీ లేవని శ్రీ నిజలింగప్ప నిన్న సాయంత్రం చెప్పారు.

ప్రధాని ప్రభృతుల పై చర్య తీసుకోవాలని గట్టిగా కోరుతున్న కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ నిజలింగప్పకు నిన్న ఒక లేఖ వ్రాసారు. పార్టీలో క్రమశిక్షణరాహిత్యాన్ని అణచివేసే విధంగా నేడు గట్టి చర్యలు తీసుకోనలేకపోతే తాము యిదేవిధంగా వ్యవహరించగలమని హెచ్చరించారు.

క్రమశిక్షణ పాటించలేకపోతే పార్టీ రెండుగా విడిపోవడం జరుగుతుందని శ్రీ ఎస్. ఎస్. మిశ్రా అన్నారు.

ప్రధాని ప్రభృతులపై ఎలాంటి చర్య తీసుకున్నా 'పెద్ద ప్రమాదం రాగలదని' పశ్చిమ బెంగాలి కాంగ్రెసు శాసన సభ పార్టీ నాయకుడు శ్రీ సిద్ధార్థశంకరరే నిన్న శ్రీ నిజలింగప్పకు ఎంపీ లేఖలో హెచ్చరించారు.

కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

డి. శర్మ, కె. పి. అబ్రహాం.

నిజలి గప్పు ప్రసంగంతో సమావేశం ప్రారంభం

శ్రీ నిజలింగప్ప ప్రసంగంతో సమావేశం ప్రారంభమైనదని శ్రీ సాదిక్‌అలీ చెప్పారు. సంఘటనల పరిణామాలను, తమపై వచ్చిన ఆరోపణలను ఆయన వివరించారు. తర్వాత ఇతర నాయకులు మాట్లాడారు.

చవాన్ జోక్యం

దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ జోక్యం చేసికొని, కాంగ్రెసువాదులు కలిసి కట్టుగా పని చేయడానికి, పార్టీ సమైక్యంగా ఉండడానికి తగిన వాతావరణాన్ని సృష్టించవలసిన అవసరాన్ని వాళ్ళకి చెప్పారని శ్రీ సాదిక్ అలీ తెలిపారు.

శ్రీ చవాన్ ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానంపై కార్యవర్గం అప్పుడు చర్చను ప్రారంభించింది.

నమ్మకానికి సంబంధించిన ముసాయిదా తీర్మానంపై గట్టున్నర సేపు చర్చించి, ఆమోదించడం జరిగింది.

శ్రీ చవాన్ ముసాయిదా తీర్మానాన్నిపూర్తిగా ఆమోదించారా, లేక కొన్ని మార్పులు చేశారా అని ప్రశ్నించగా, వివరాలలోనికి వెళ్లబోనని శ్రీ సాదిక్ అలీ కోరారు.

ప్రశ్న: మరో తీర్మానం ఏదయినా ఉందా?

సాదిక్‌అలీ: లేదు. తీర్మానంలో చెప్పినట్లుగా మార్పులేవీ జరిగినట్లు నాకు గుర్తు లేదు.

రాష్ట్రపతిపాలన విధించాలి

ఆందోళనవిరమణ విషయమై మదన్ మోహన్ విమర్శ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25: ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించవలసిన కేంద్రం విస్పష్టంగా బాటు ఉన్నదనిప్రభుత్వ తెలంగాణా కోసం ఆందోళన విరమించడం జరుగదని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ మదన్‌మోహన్ ప్రకటించారు.

హైకోర్టు తీర్పును పురస్కరించి శ్రీమదన్ మోహన్‌ను నేడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ప్రజాసమితి కార్యవర్గ సంఘం త్వరలో సమావేశ మవుతుందని భవిష్యత్తు కార్యక్రమం చర్చకోసం యీ సమావేశం జరుగుతుందని అన్నారు.

రాజధానికి డిపెన్యూలను తీసుకు వస్తున్న కారు తాడేపల్లిగూడెం సమీపంలో నిన్న కాలువలో పడిన సంఘటనను ఆయన ప్రస్తావించారు. అది విద్రోహచర్యగా పేర్కొన్నారు. తెలంగాణా ప్రజాసమితి నాయకుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నదన్నారు. స్వస్థతగా లేని కొంత మంది డిపెన్యూలను కారులో తీసుకు వెళ్లవద్దని నిమానంలో తీసుకు వెళ్లవలసిందిగా యిచ్చిన వైద్య సలహాను ప్రభుత్వం విస్మరించిందన్నారు.

ఆంధ్రలో సామాన్యులు తెలంగాణాప్రజల పట్ల ఆసక్తిని అనుకూలాన్ని కలిగి ఉన్నారని, ఉభయ ప్రాంతాల వారి మధ్య రాజకీయ పెద్దలు విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని శ్రీ మదన్‌మోహన్ అన్నారు. రాజకీయులగా నిరసడం ద్వారా [illegible] సాధించ వచ్చునే ఆంశాన్ని ఆంధ్ర సోదరులు కూడా అంగీకరిస్తున్నారు.

—o—

తమిళనాడు ఎ.ఐ.సి.సి. సభ్యులకు ప్రధాని లేఖ

మద్రాసు, ఆగస్టు 25: ఇటీవలి రాజకీయ సంఘటనలలో తమ పాత్రను వివరిస్తూ కాంగ్రెసు విధానాలకు, కార్యక్రమాలకు, సంస్థ సమైక్యతకు తాము కట్టుబడి ఉంటామని నిరసిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమిళనాడుకు చెందిన ఎ. ఐ. సి. సి. సభ్యులకు తమిళంలో పంపిన లేఖలో వివరించారు.

శ్రీమతి ఇందిరాగాంధి తమ సంతకం తమిళంలో చేశారు.

మార్క్సిస్టుల వైఖరి వలననే కేరళ ఫ్రంట్ లో చీలిక

ముస్లింలీగ్ నిశిత విమర్శ: వివిధ పార్టీల పరస్పర నింద్యారోపణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25: కేరళ యునైటెడ్ ఫ్రంట్ విచ్ఛిన్నం బాధ్యత పూర్తిగా మార్క్సిస్టులదేనని కారణమని కేరళ ముస్లింలీగ్ స్పష్టం చేసింది.

యునైటెడ్ ఫ్రంటును విచ్ఛిన్నం చేసి ప్రయత్నాన్ని పరిమింపజేసినట్లుగా కనబడుతున్న రాత్రి ఇచ్చట జరిగిన లీగ్ కార్యవర్గ అత్యవసర సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మార్క్సిస్టు పార్టీ మొండి వైఖరి వలన శాసనసభ ఫ్రంట్ పక్షంలోను సమన్వయం సంఘంలోను సంయుక్త పార్లమెంటరీ పార్టీలోను ప్రతిష్టంభన ఏర్పడి ఉన్నదని అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రస్తుతం ఏర్పడిన క్లిష్టపరిస్థితి దృష్ట్యా త్రివేంద్రంలో సెప్టెంబర్ 4వ తేదీన ముస్లింలీగ్ ఫ్రంట్‌లోని ఇతర పార్టీలతో భవిష్యత్ కార్యక్రమం గురించి సమాలోచనలు కొనసాగిస్తుందని కూడా ఆ తీర్మానంలో ప్రతిపాదించారు.

ముస్లింలీగు కార్యవర్గం నిన్నటి సమావేశంలో 10 పూటల సుదీర్ఘమైన తీర్మానం ఆమోదించింది. సుమారు మూడు సంవత్సరాల క్రితం యునైటెడ్ ఫ్రంట్ అధికారంలోనికి వచ్చినప్పటినుండి ఫ్రంట్‌లోని ఇతర పార్టీల నాయకులను వ్యక్తిగతంగా తిట్టటమేమార్క్సిస్టుపార్టీదనిగా పెట్టుకొన్నదని ఆ తీర్మానంలో విమర్శించింది.

రాష్ట్ర మంత్రివర్గాన్ని పడగొట్టడానికి ముస్లింలీగ్ ఇతర పార్టీలలో కలిసి కుట్ర పన్నుతున్నట్లు మార్క్సిస్టుల ఆరోపణలను తీర్మానంలో నిరాధారం అండించారు. మార్క్సిస్టులు ఇప్పటికైనా కూడా ఇలాటి ఆరోపణ లనే శ్రీ గోవిందన్‌నాయర్, శ్రీ భాస్కర్ (మిత. కమ్యూ. మంత్రులు), శ్రీ కుంజు(సి.పి.ఐ. మంత్రి)లపై చేశారని ఆ తీర్మానంలో విమర్శించారు.

శ్రీ కుంజుపండి తీసుకున్న ఆర్థిక శాఖను తిరిగి ఆయన పార్టీ అయిన ఇండియన్ సోషలిస్టు పార్టీకే అప్పజెప్పాలని కూడ ఆ తీర్మానంలో కోరారు.

అనేకమంది మంత్రులపై వున్న అవినీతి ఆరోపణల కారణంగా శాసనసభ ముందు ఉన్న ప్రజా నాయకులపై అవినీతి ఆరోపణ వివరణ బిల్లును త్వరగా ఆమోదించడానికి చర్యలు తీసుకోవాలని లీగ్ గట్టిగా కోరుతున్నదని కూడ ఆ తీర్మానంలో స్పష్టం చేశారు.

సంవత్సరం క్రితం సెలక్టు కమిటీ నివేదిక సమర్పించిన పంచాయితీరాజ్య బిల్లును శాసనసభ అనుకోకుండా చేసిన బహిరంగ ప్రకటన సభచేఆమోదింపజేయటానికిమార్క్సిస్టుపార్టి అవరోధం కల్పిస్తున్నదనీ, భూషణ్యకరణల బిల్లును ప్రతినిధ్యం ఇవ్వాలని పట్టుబడుతూనే, ఆ బిల్లును మార్క్సిస్టు మంత్రి శ్రీమతి గౌరి ఆమోదం చేస్తున్నారనీ కూడా లీగ్ నిరసించింది.

అవినీతి ఆరోపణలపై వివరణ జరిపించాలని కోరుతూ ఆగస్టు 22వ శాసనసభలో ప్రతిపాదించబడిన తీర్మానాన్ని తాము బలపరుస్తున్నామని లీగ్ బహిరంగంగానే చెప్పాలనీ, శాసనసభలో మార్క్సిస్టులు చేసిన తీవ్రమైన అల్లరుల వలన ఆ తీర్మానం ఆమోదింపబడలేదనీ లీగ్ కార్యవర్గం నిరసించింది.

మార్క్సిస్టులకు మద్దతువద్దు ఆర్. ఎస్. సి. నిర్ణయం

కె.టి.పి. పార్టీ ఆరోగ్య మంత్రి శ్రీ వెలింగ్‌టన్ పై వచ్చిన ఆరోపణల పై విచారణ జరిపించాలని గట్టిగా పట్టుబట్టాలనీ, ఈ విషయంలో మార్క్సిస్టు పార్టీకి ఎటువంటి మద్దతును ఇవ్వరాదని రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లిదిప్ కుమార్ చౌధురి (ఎం.పి.) తమ పార్టీ కేరళ నిభాగానికి తంతి ద్వారా ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తున్నది.

మంత్రి శ్రీ వెలింగ్‌టన్‌పై వెంటనే న్యాయవిచారణ జరిపించాలని కోరుతూ ఏ పక్షాలు మార్క్సిస్టులు, ముస్లింలీగ్, ఇండియన్ సోషలిస్టు పార్టీలు సహకరించలేవని తిప్పి కొట్టారు. ఇవన్నీ మార్క్సిస్టుపార్టీ కమ్యూనిస్టులు, ముస్లింలీగ్, ఇండియన్ సోషలిస్టు పార్టీలు సహకరించలేని రిపబ్లికన్ పార్టీ సోషలిస్టుపార్టీ మంత్రి శ్రీ దివాకర్ ఇవన్నీ నిర్ణయించారు.

ఈ పార్టీలను నెందిన పార్లమెంటుబల్ల ఆయా పార్టీలలోని సెనెటరీ సభ్యులు అప్పుడే ఈ నిర్ణయానికి సంతకాలు చేశారనీ, ఈ నిర్ణయాన్ని రేపటి రోజున జోక్యాంగమంత్రి, తదితరులకు సమర్పించగలరనీ తెలుస్తున్నది.

ఈ నిర్ణయానికి సంతకాలు చేసినవారు, దీనిని ఎవులకంగా బలపరుస్తున్నవారు లెక్కిస్తే మొత్తం 52 మంది శాసనసభ్యుల కంటే ఎక్కువే ఉంటారని కూడా ఈ వర్గాల వారు చెబుతున్నారు.

లీగ్‌పై వెలింగ్‌టన్ విమర్శ

కేరళ ఆరోగ్య శాఖమంత్రి శ్రీ వెలింగ్‌టన్ నిన్న రాష్ట్ర ముస్లింలీగ్‌ను విమర్శిస్తూ, కొన్ని పార్టీల పట్ల లీగ్ ప్రదర్శించిన విరోధ వైఖరి వలనే, ముఖ్యమంత్రి నుండి ఆర్థిక శాఖను తొలగించటం సాధ్యం కాలేదని స్పష్టం చేశారు.

రాజీనామా చేసిన శ్రీ కుంజుపండి ముఖ్య మంత్రి ఆర్థిక శాఖను తీసుకున్నప్పటినుండి ముస్లింలీగ్ వ్యాపారస్తుడి దోరణి అవలంబిస్తున్నదని కూడా శ్రీ వెలింగ్‌టన్ విమర్శించారు. ఆర్థిక శాఖపై చాలాకాలంనుండి లీగు కన్ను పడి ఉన్నదనీ, ఆర్థిక శాఖను లీగుకు అప్పగిస్తే, అది తన ప్రస్తుత విధానాన్ని మార్చుకొంటుందనే సమాచారం తమకు అందిందని కూడ శ్రీ వెలింగ్‌టన్ చెప్పడించారు.

తమపై వెంటనే వివరణ జరిపించాలని ముస్లింలీగ్ పట్టుబడటం శ్రీ వెలింగ్‌టన్ ప్రస్తావించి ఇంతవరకు ఎవరుకూడా స్పష్టముగా ఒక్క ఆరోపణను కూడ చేయలేక పోయ్యారని అన్నారు.

సభాపతి ప్రకటనపై గౌరి నిరసన

గతశుక్రవారంనాడు శాసనసభలో తీవ్రంగా జరిగిన అల్లరులను నిరోధించటంలో సభా నాయకురాలగా శ్రీమతి గౌరి తమతోసహకరించ లేదని శాసనసభాపతి శ్రీ దామోదరన్‌పిట్టి చేసిన ఆరోపణలను రెవిన్యూమంత్రి శ్రీమతి గౌరి నిన్న నిశితంగా విమర్శించారు.

శాసనసభలో జరిగిన అలజడులపై సభాపతి ఎలాంటి ఏర్పడిన అపోహలను తొలగించడానికి తాము ఈ ప్రకటన చేస్తున్నట్లు శ్రీమతి గౌరి పేర్కొన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ దేవస్సీరుట్టి ప్రతిపాదించిన తీర్మానం సక్రమంగా లేదని శాసన సభా నాయకురాలిగా తాము సభాపతికి సలహా ఇచ్చామని రెవిన్యూమంత్రి స్పష్టం చేశారు.

గత శుక్రవారం జరిగిన సంఘటనలను అవిడ ప్రస్తావించి, కాంగ్రెసు సభ్యుడు ప్రతిపాదించిన అనధికార తీర్మానం ఆమోదిస్తే అసలు చిక్కుకి సవరణ తీసుకురావాలని రెవిన్యూమంత్రి అన్నారు. తీర్మానం ఆమోదిస్తే ప్రధానమైన విషయాలు రాగలు, ప్రతిష్టంభన ఏర్పడుతుందని రెవిన్యూమంత్రి అన్నారు.

అందుచేత అనధికార తీర్మానాన్ని స్వీకరించేటప్పుడు అన్ని విషయాలను పరిశీలించాలని తాము సభాపతిని కోరామని శ్రీమతి గౌరి అంటూ, శాసనసభలో ఒక సభ్యుడు గాని సభ్యురాలు గాని ఒక సందేహాన్ని వెలుబుచ్చితే రూలింగు ఇవ్వవలసిన బాధ్యత సభాపతికి ఉన్నదనీ, అయితే సభాపతి రూలింగు ఇవ్వలేదనీ అన్నారు.

సభా కార్యక్రమాలకు భంగకరంగా తాము ఎప్పుడూ ప్రవర్తించలేదని శ్రీమతి గౌరి స్పష్టం చేస్తూ, సభా కార్యక్రమాలను నిర్ణయించేటప్పుడు సభానాయకురాలిగా తమను సంప్రదించవలసిన బాధ్యతను సభాపతి అనేక సార్లు విస్మరించారని విమర్శించారు.

అధికార బిల్లులను ఎప్పుడు చేపట్టవలెనో అధికార బిల్లులను, ఎప్పుడు చర్చకు తీసుకోవాలో నిర్ణయించటానికి సభానాయకురాలితో సభాపతి చర్చించాలని నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. అయితే తాము సభా నాయకురాలి పదవి స్వీకరించినప్పటినుండి సభాపతి ఈ నిబంధనలను పాటించటం లేదు అని శ్రీమతి గౌరి స్పష్టం చేశారు.

—o—

న్యూఢిల్లీ, ఆగస్టు 25: సిండికేట్‌లో ప్రధానికి గల సంఖ్యాబలంలో 22 మంది లోక్‌సభ ఇండిపెండెంటు అభ్యర్థులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి తమ మద్దతును తెలియజేశారు.

లోక్ సభకు ఖాదీల్కర్ హాజరు

[illegible]

పెడ్యూల్డు బ్యాంకులలో పంజాబ్ ప్రజల డిపాజిట్లు

పంజాబ్ లోనే వినియోగించాలి: ప్రధాని శ్రీమతి గాంధికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

జైపూర్, ఆగస్టు 25

జాతీయం చేయబడిన బ్యాంకులలో పంజాబ్ ప్రజలకు గల డిపాజిట్లు రాష్ట్రంలోని వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో పెట్టుబడికి వినియోగించాలని పంజాబ్ ప్రభుత్వం అభిస్తున్నట్లు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి తెలియజేయటం జరిగింది.

పంజాబ్ ఆర్థికమంత్రి శ్రీ కృష్ణ విఠల్ నిన్న ఢిల్లీలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయం తెలిపారు. ఆయన శుక్రవారంనాడు న్యూఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు. ఆయన మొన్న లుక్కడకు వచ్చారు.

పెడ్యూల్డు బ్యాంకులలో 150 కోట్ల రూపాయల మేరకు పంజాబ్ ప్రజల డిపాజిట్లు కలవని, అందులో 30 శాతం మాత్రమే రాష్ట్రంలో తిరిగి పెట్టుబడి పెట్టడం జరుగుతున్నదని ఆయన వివరించారు. మిగతా మొత్తాలు మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలలో పెట్టుబడి పెట్టడం జరుగుతున్నదని ఆయన తెలిపారు.

గోధుమ బావులు, గ్రామీణ విద్యుద్దీకరణ వంటి వాటికి అప్పులుగా ఈ డిపాజిట్లన్నీ రాష్ట్రంలోనే వినియోగిస్తే పంజాబ్ ఆర్థిక వ్యవస్థ అమితంగా వృద్ధి కాగలదని ఆయన అన్నారు. (యు. ఎన్. ఐ)

ప్రభుత్వ సంస్థలలో నియామకాలు

లోక్ సభలో విమర్శలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25: ప్రభుత్వరంగం పరిశ్రమల నిర్వహణ తీరును నేడు లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అన్ని వర్గాల సభ్యులు తీవ్రంగా విమర్శించారు. ఈ సంస్థలలో నియామకాల సందర్భంలో ఆశ్రిత పక్షపాతం చూపడం జరగుతున్నదని జనాభా దృష్ట్యా తగిన నిష్పత్తికి అనుగుణంగా షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలవంటి వ్యక్తుల నియామకంలో నైపుణ్యం, నైపుణ్యం లేని వృత్తులకుకూడా స్థానిక ప్రజలనియామకంలో నైపుణ్యం పట్ల వారు తీవ్రంగా విమర్శించారు.

శ్రీ బాన్జి ఫెర్నాండెజ్ ప్రశ్నకు ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ పీ.సీ. సేథీ సమాధానమిస్తూ, ప్రభుత్వరంగంలోని పరిశ్రమలలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారిని వారి జనాభా ప్రాతిపదిక ఆధారంగా పదవులలో నియమించడానికి ప్రభుత్వం కాలపరిమితి విధించబోదన్నారు. అయితే ఈ విషయంలో ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయగలదన్నారు.

ప్రభుత్వరంగం సంస్థల విషయంలో ఈ వర్గాలకు పదవుల కేటాయింపులలో ప్రభుత్వ సర్వీసులకు దేశీయాంగ శాఖ నిర్ణయించిన నిష్పత్తిని అమలు చేయవలసి ఉంటుందన్నారు.

ఆశ్రిత పక్షపాతాన్ని గురించిన సీతారామ ఆయన సమాధానమిస్తూ, నిర్దిష్ట వైన నేరాలు ప్రభుత్వం దృష్టికి వస్తే అవి పరిశీలించబడగలవన్నారు.

—o—

హైదరాబాద్, ఆగస్టు 25: ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 25 వ తేదీన సామర్లకోటకు బయలుదేరి వెడతారు. మరు రోజున పిఠాపురంలో జూనియర్ కళాశాలను ప్రారంభోత్సవం చేస్తారు. 28వ తేదీ ఉదయం ఇక్కడకు తిరిగి వస్తారు.

సాగర్ క్రింద నవంబర్ నాటికి 9.5 లక్షల ఎకరాలు సాగు

ఉపముఖ్యమంత్రి నరసింగరావు వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 25: నాగార్జున సాగర్ డాం క్రింద వచ్చే నవంబరు నాటికి తొమ్మిదిన్నర లక్షల ఎకరాల భూమి సాగులోనికి వస్తుందని ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నిన్న చెప్పారు.

ఈ మొత్తం 20.5 లక్షల ఎకరాలకు సాగులోనికి తేవడం యీ డాం లక్ష్యం. వచ్చే నవంబర్ నాటికి యీ లక్ష్యంలో దాదాపు ఏభై శాతం భూమి సాగులోనికి వస్తుంది.

నాగార్జునసాగర్ పథ్ర ఇంజినీర్ల సంస్థ వార్షిక సమావేశాన్ని శ్రీ నరసింగరావు ప్రారంభిస్తూ, యీ ప్రాజెక్టు నుంచి ఇంత వరకు 7.5 లక్షల ఎకరాలకు నీరును సరఫరా చేశారన్నారు.

తెలంగాణాకు న్యాయం కలిగించే రీతిలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వరూపాన్ని మార్చారన్న ప్రచారాన్ని శ్రీ నరసింగరావు ఖండించారు. పోచంపాడు ప్రాజెక్టు ప్లానులను తెలంగాణాకు న్యాయం కలిగే విధంగా మార్చారన్న వాదనను కూడా ఆయన ఖండించారు.

18 లక్షల ఎకరాలకు పైగా సాగుకు నీటిగా గోదావరిపై పోచంపాడు వద్ద ఒక పెద్ద ప్రాజెక్టును కట్టాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మొదట తలపెట్టిందనీ, కాని మహారాష్ట్ర అభ్యంతరం వల్లను, 1963 నదీ జలాల అవార్డువల్లను యీ ప్రాజెక్టు పరిమాణాన్ని తగ్గించవలసిన వచ్చిందనీ శ్రీ నరసింగరావు చెప్పారు.

ప్రాజెక్టు పని ఆలస్యం 1960 లోనే ప్రారంభమై ఉండేదిరా, ఆంధ్రరాష్ట్రంలోనూ మహారాష్ట్ర ప్రభుత్వం నాడును మార్చి వేసింది అన్నారు.

అవార్డు ప్రకారం, 5.4 లక్షల ఎకరాల సాగుకు బదులు 66 టి. ఎం. సి. నీటిని ఉపయోగించుకునే విధంగా ప్రాజెక్టును తీర్చిదిద్దడం జరిగి ఉండేదన్నారు. (యు. ఎన్. ఐ)

ప్రభుత్వ రంగంలో పేపరు మిల్లులు

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 25: ప్రభుత్వరంగంలో కాగితం తయారీ ఫ్యాక్టరీలను నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఇందుకుగాను ఒక "పేపర్ కాల్పొరేషన్"ను ఏర్పాటు చేయాలని సంకల్పించామని పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ భానుప్రకాశ్‌సింగ్ నేడు రాజ్యసభలో తెలిపారు.

శ్రీ కృష్ణకాంత్ అనుబంధ ప్రశ్నలకు శ్రీ సింగ్, శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌లు సమాధానమిస్తూ, గజసంపత్కరం మేనేలో ధరలపై కంట్రోలు తొలగించిన తర్వాత టన్ను రు. 250 లకు ధర పెరిగినా కాగితం పరిశ్రమ విస్తరణను ఎలాంటి ప్రతిబంధం జరగలేదని అంగీకరించారు. ప్రస్తుత పరిస్థితి ప్రకారం 1973—74 నాటికి మూడు లక్షల టన్నుల కాగితం, పేపరుబోర్డు అవసరాలను తీర్చగల స్థాయి కాపాడబడ్డ నన్నారు.

'ఎన్నికల చట్టం సవరణబిల్లును దుర్వినియోగం చేయకుము'

రాజ్యసభలో మంత్రి శ్రీ శుక్లా హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 25: నేరాలు, వ్యయాల కారణాల సవరణ బిల్లును ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు దుర్వినియోగ పరచరాదని నేడు రాజ్యసభలో దేశీయాంగశాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా చెప్పారు.

ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం చెప్పుతూ ఈ బిల్లును [illegible] అమలు [illegible] ప్రాంతాలకు అన్నారు. [illegible] ఆర్థికపరమైన [illegible] ఆదేశించడానికి [illegible] ఉద్దేశించి [illegible] ఈ బిల్లు [illegible] రాష్ట్రాలలో [illegible] నేడు సవరణ జరిగింది [illegible] ముగిసింది.

ఎన్నికలలో మత కులాలను [illegible] నిషేధించడాన్ని [illegible] ఈ ప్రాతలను అరికట్టడానికి ఈ బిల్లుపై [illegible] ఉన్నదని [illegible] తర్వాతనే అనర్హులు [illegible] ప్రభుత్వానికి అనర్హులు [illegible] ఈ విషయాలలో [illegible] తర్వాత అరికట్టగల ప్రభుత్వానికి సాధ్యం కాదని అన్నారు. ఈ విషయాలలో [illegible] పేర్కొన్నారు.

—o—

హైదరాబాదు, ఆగస్టు 25: [illegible] శ్రీ [illegible] పార్టీ [illegible] ఆరోపణలు [illegible] తీసుకు వచ్చారు. డిపెన్యూలు రాకలు [illegible] హెచ్చరిస్తే [illegible] ఉన్నదని [illegible]

మొలాసిస్ ధర పెరుగదు

లోక్ సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 25: మొలాసిస్ (బెల్లపు పట్టి) ధర పెరగదని [illegible] నిర్ణయించినట్లు లోక్‌సభలో [illegible] రెవిన్యూ మంత్రి శ్రీ డి.ఆర్. పాటిల్ నేడు ప్రకటించారు.

మొలాసిస్ ధర పెంచాలని శ్రీయుతులు [illegible] లాడీలింగు [illegible] కోరారు.

మొలాసిస్ ధర పెంచితే [illegible] పెరుగుతుంది అని మంత్రి చెప్పారు. [illegible] ఉద్దేశించి [illegible] తీసుకున్నట్లు [illegible] బిల్లు [illegible] రాష్ట్రాలు [illegible] నేడు సవరణ జరిగింది [illegible] ముగిసింది.

ఎన్నికలలో మత కులాలను [illegible] నిషేధించడాన్ని [illegible] ఈ ప్రాతలను అరికట్టగానే ఈ బిల్లుపై [illegible] తీసుకు వస్తారని [illegible] ఉంది.

ఉన్న 12 మంది డిపెన్యూలను నిర్బంధపెట్టి తీసుకు వచ్చారు. డిపెన్యూలు రాకలు [illegible] హెచ్చరిస్తే [illegible] ఉంది.



సమృద్ధియైన పంటకై కిల్‌బర్న్స్ వారి సహాయం తీసుకోండి

కిల్‌బర్న్స్ సెంట్రీ ఫ్యూగల్ పంప్‌సెట్లు: విద్యుచ్ఛక్తి హెడ్‌స్టార్టర్లు, కిల్‌బర్న్ మోటారులు, స్పేరులు నమ్మకస్థ బడినవి. అన్ని పొలాలకు అనుగుణ్యమైనవి.

ఇమానీ డీజెల్ పంప్‌సెట్లు: విద్యుచ్ఛక్తి సరఫరా లేని ప్రాంతాలకు. దృఢంగా తయారు చేయబడినవి. అధార పడదగినవి.

కిల్‌బర్న్స్ పెస్టిసైడ్స్: పంటలను అన్ని విధములైన క్రిమి కీటకముల బారి నుండి సంరక్షించుటకు.

స్ప్రేయర్స్: మీకు కావలసిన రెండు రకములు.

పవర్ టిల్లర్స్, సీడ్ డ్రిల్స్ మరియు త్రెషర్స్ కూడ దొరకును.

మీకు కావలసిన వాటికై మీ దగ్గరలో నున్న కిల్‌బర్న్ డిస్ట్రిబ్యూటర్‌ను చూడండి లేదా యీ దిగువ చిరునామాకు వ్రాయండి:

MB

మ్యాక్‌నిల్ అండ్ బ్యారీ, లిమిటెడ్

కిల్‌బర్న్ డివిజన్

ప్రాంతీయ ఆఫీసులు:

కలకత్తా . ముద్రాసు . బొంబాయి . న్యూఢిల్లీ

దక

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు సం. శ్రావణ శు చతుర్దశి 1969 సం. ఆగస్టు 26 మంగళవారం
ఉదయం : దుర్ముహూర్తం : సా. 7.10, వర్జ్యం : సా. 2.6, వర్జ్యం : సా 3.42 మొదలు సా 5.28 వరకు.

1969 సం. ఆగస్టు 27 బుధవారం
ఉదయం : పూర్ణిమ : సా. 4.2, ధనిష్ఠ : సా. 9.34 వర్జ్యం : సా. 4.17 మొదలు సా. 5.45 వరకు.

ఆంధ్రపత్రిక
దురలేయని యొనరించిన
రవర యత్నియము తన మనంబునకగు దా
రొరులకు నని సేయుకునికి
రాయణము పరమధర్మ పథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విశ్వావసు సం. శ్రావణ శు. చతుర్దశి
మంగళవారం

బడ్జెట్ ప్రసంగం

రాష్ట్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం చేసినప్పుడు ఆ ప్రసంగంలో రాష్ట్రంయొక్క ఆర్థిక పరిస్థితి, ఇంకా ఇతరమైన పరిణామాలు ప్రతిబింబించగలవని ఎవరైనా అనుకుంటారు. అది సహజం. కాని ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి చేసివున్న బడ్జెట్ ప్రసంగంలో అటువంటిది ఏమీ వ్యక్తంకాలేదు. పైగా ఆ ప్రసంగం బజారు బిల్లును సమీక్షిస్తున్నట్టువుంది.

ఇప్పటికి దాదాపు ఆరునెలల ముందట "వోట్ ఆన్ అకౌంటు" పై శాసనసభ తాత్కాలిక బడ్జెట్టును ఆమోదించిన అనంతరం నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో అనేకమైన పరిణామాలు సంభవించాయి. అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం చేసే వ్యయాన్ని గురించి వివాదాలు పరిగాయి. రాష్ట్రంలో ఇప్పుడు ప్రాంతీయమైన దృష్టి అధికం అయిపోయింది. ఆ యా ప్రాంతాల ప్రజలకు తమతమ ప్రాంతాలలో జరిగే పనులను గురించి ఒక విధమైన సంతృప్తి కలగాలన్నా, రాష్ట్ర ఆర్థికమంత్రి తమ ఈ ప్రసంగంలో రాష్ట్రం ఆదాయంలో ఏ ప్రాంతం ఆదాయం ఎంతో, ఏ ప్రాంతంలో ఖర్చు ఎంతో కూడా, వివరంగా పేరు-ఇది పేరు ఎట్లా అవుతాయో తెలియకుండావుంది. వెనకబడిన ప్రాంతాలన్నవి ఎక్కడవున్నా - రాష్ట్రంలో ఎక్కడవున్నా - వెనకబడిన ప్రాంతాలేవానిలోప్రాంతాన్ని బట్టి తారతమ్యాలు ఎంచడంలో అర్థంలేదు.

రాష్ట్రంలో పూర్వం వచ్చిన ఆర్థిక దివ్యగతివల్ల అసండి, లేక, ఇంకా ఇతర కారణాలచేత అసండి, అసలు నిరుద్యోగం పెరగడంతోపాటు విద్యాధికులలో నిరుద్యోగం కూడా పెరిగింది. ఆ నిరుద్యోగం నివారణకు ప్రభుత్వంఅవలంబించిన చర్యలు ఏమన్నావుంటే వానిని గూర్చిన వివరణ, అవి పనిచేసిన తీరు ముదలైనవి ఏమీ ఆర్థికమంత్రి ప్రసంగంలో ప్రస్తావాలుకాలేదు. ఇటువంటి తగు అంశాలు ఆర్థిక మంత్రి ప్రసంగంలో కనిపించకపోవడంవల్ల ఈ బడ్జెట్టుప్రసంగం అసమగ్రంగా వుందని చెప్పకతప్పనిసరి అవుతున్నది.

పోతే ఈ బడ్జెట్టులో ఇప్పుడు 12 కోట్ల 50 లక్షల రూపాయలకుపైగా లోటు చూపెట్టడం కరుగుతున్నది. రాష్ట్రం ఆదాయం ఎట్లా పెరుగుతున్నదో ఖర్చులుకూడా అలాగే పెరుగుతున్నాయి. ఈ లోటును భర్తీ చేసుకోనేందుకు అక్కడ మార్గాలు చెప్పబడలేదు. కొత్త పన్నులు వెయ్యకపోవడం ఒక విధంగా ప్రశంసింపదగిన విషయమే గాని, భర్తీ చేయకుండా వదలిపెట్టే లోట్ల వలన స్థానికంగా ద్రవ్యోల్బణం అధికం కాగల స్థితి అచ్చట వున్నదన్న విషయాన్ని ఎవ్వరూ విస్మరించకూడదు. పైగా మనరాష్ట్రంలో తలపెట్టబడి అమలుజరుగుతున్న అభివృద్ధి పనులు చాలావరకు దీర్ఘకాలంమీద ప్రతిఫలాన్ని ఇచ్చేటటువంటివన్న విషయం కూడా ఒకటి వుంది. ఈ దృష్ట్యా చూచినా, రాష్ట్రంలో లోటు బడ్జెట్టు వేయడం ఏమంత సబబని అనిపిస్తుంది?

రాష్ట్రంలో పరిస్థితిని గూర్చి ఇప్పుడు ఆర్థికమంత్రి అంతగా చెప్పకపోయినా, ఇటువల ముఖ్యమంత్రి ఒక తమ ప్రసంగంలో రాయలసీమలో నిరుటికన్నా ఎక్కువఅయిన దుర్భిక్షస్థితి ఏర్పడవచ్చునని హెచ్చరించివున్నారు. కోస్తా ప్రాంతాలలోని మెట్ట తాలూకాల పరిస్థితికూడా అంత ప్రశస్తంగా వున్నదని ఎవ్వరూ అనరు. తెలంగాణాపరిస్థితికూడా కొంతవరకు ఇదేవిధంగా వుంటున్నది. ఈ పరిస్థితికితోడు కోస్తా జిల్లాలలో తుఫాను దెబ్బవల్ల ఏర్పడిన పరిస్థితి ఈ సంవత్సరం అక్కడ పంటలు ఏ విధంగా వుంటాయో చెప్పడం కష్టమైన పని. పరిస్థితి ఇట్లా వుండగా ముఖ్యమంత్రి "ఇతరప్రాంతాలలోని మెట్ట తాలూకాల స్థితిని తెలంగాణా వెనకబడినతనంతోను, నిత్యక్షామపీడితరాయలసీమ పరిస్థితితోను సరిపోల్చరాదు" అని, - శ్రీకాకుళం, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరిజిల్లాలలోమెట్టతాలూకాలస్థితి వేరు అని ముఖ్యమంత్రి అనివుండడంలో రాజకీయం అయితేఏమైనా వుండవచ్చుగాని ఆర్థిక ధర్మసూత్రం మాత్రం లేదని చెప్పవలసివుంది.

ఎందుచేతనంటే, ఈ పైన అన్ని ప్రాంతాల సమస్య ఒక్కటే, ఆ ప్రాంతాలలోని అనేక స్థితిగతులు బాగాఉండక, అక్కడిజనంయొక్క కొనుగోలు శక్తి వృద్ధికావడంలేదు ఆ స్థితి ఆ రకంప్రాంతాలలో సర్వత్రా ఒకే విధంగా వున్నప్పుడు అది సమదరిద్రస్థితి అవుతుంది. ఆ స్థితిలో ఆర్థికమంత్రి ప్రసంగంలో ఆ విధమైన సంతృప్తి కలగాలన్నా, రాష్ట్ర ఆర్థికమంత్రి తమ ఈ ప్రసంగంలో రాష్ట్రం ఆదాయంలో ఏ ప్రాంతం ఆదాయం ఎంతో, ఏ ప్రాంతంలో ఖర్చు ఎంతో కూడా, వివరంగా పేరు-ఇది పేరు ఎట్లా అవుతాయో తెలియకుండావుంది. వెనకబడిన ప్రాంతాలన్నవి ఎక్కడవున్నా - రాష్ట్రంలో ఎక్కడవున్నా - వెనకబడిన ప్రాంతాలేవానిలోప్రాంతాన్ని బట్టి తారతమ్యాలు ఎంచడంలో అర్థంలేదు.

చంద్రశిలల చయస్సు 350 కోట్ల సంవత్సరాలు

హూస్టన్, ఆగస్టు 25 : అపోలో-11 చంద్రగములు తీసుకుని వచ్చిన చంద్రశిలలు 350 కోట్ల సంవత్సరాల వాటివని ఇక్కడి లోయీ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విలియమ్ వాన్ వెల్డింగారు.

పలుగురు శాస్త్రవేత్తలు ఈ శిలలను పరిశీలించి వాటి "వయస్సు"ను పై విధంగా నిర్ధారించారని ఆయన చెప్పారు.

భూమిమీద అతి పురాతనమైన శిలలు 450 కోట్ల సంవత్సరాలవాటివి.

---:o:---

బొంబాయి. ఆగస్టు 25 : భారత్‌లో పేదలకు విడిగా రాష్ట్రం కావాలనే వాదన ప్రమాదకరమని ఇక్కడ జరిగిన అఖిలభారత సంఘ కాంగ్రెసులో తీర్మానం జరిగింది. పేదలు ఎక్కడ ఉన్నా, ఆ ప్రాంతంవారితో కలసిమెలసి ఉండాలని కూడా ఈ తీర్మానంలో సూచించారు.

బిర్లా సంస్థలు

(1 వ పేజీతరువాయి)

లకు అవకాశమిస్తున్నప్పుడు మేము ప్రశ్నించే దేముంటుంది ?" అని అన్నారు.

"సభలో ఒక సభ్యుడు తమ ధర్మాన్ని నెరవేరుస్తున్నప్పుడు, ప్రభుత్వ వ్యవస్థకు, ఆ సభ్యునికి అధికారం పరిగినప్పుడు తరువాత పాయం ఏమిటి ? ఇరకాటంలో పెట్టడం, సభ్యునికి గత్యంతరం ఏమిటి ?" అని ఆయన ప్రశ్నించారు.

బిర్లా సంస్థల పట్ల పక్షపాతం చూపడం జరగలేదని, మాజీ ఆర్థికమంత్రి నిష్కర్షగా ప్రకటించారని, కాని బిర్లా సంస్థల పట్ల పక్షపాతం చూపడం జరిగిందని దత్ సంఘం కనుగొన్నదని ఆయన అన్నారు. ఈ సంఘం నివేదిక సభలో సమర్పించబడినపుడు, దానిపై చర్చ జరగాలని, ప్రభుత్వం నిర్ణయం గైకొనాలని సభ్యులు కోరారు.

దత్ సంఘం కొన్ని పరిశీలక నివేదికలు సమర్పించిందని, అందులో కొందరు అధికారులు, మంత్రుల పేర్లు ఉదహరించబడిన వని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

శ్రీ ఎ.జి. కులకర్ణి (కాం.) : ఈ నివేదికలను ప్రభుత్వం సభకు ఎందుకు సమర్పించదు ?

అధికారులు బిర్లాలతో లాలూచీపడి, వారికి అనుచితమైన లాభాలు చేశారని సంఘం పేర్కొన్నదని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. ఈ వాస్తవాలు పార్లమెంటుకు తెలియకుండా దాచిపెట్టడం జరుగుతున్నదని ఆయన ఆరోపించారు. పార్లమెంటు ప్రస్తుత సమావేశం ముగిసే లోగా ప్రభుత్వం నిర్ణయం చేయదని తమ విశ్వాసమని ఆయన అన్నారు.

శ్రీ మోహన్‌ధారియా (కాం.) మాట్లాడుతూ, ఈ సమస్య విషయంలో ప్రభుత్వం సభను పెడదోవపట్టిస్తున్నదనిఆరోపించారు. బిర్లా సంస్థలకు పక్షపాతం చూపడం జరుగలేదని మాజీ ఆర్థిక మంత్రి చెప్పడం, పక్షపాతం చూపడం జరిగిందని దత్ సంఘం కనుగొన్నదని, ప్రభుత్వం తన ప్రకటనను సవరించుకోవాలని ఆయన అన్నారు.

శ్రీ కులకర్ణి: పెట్రోలియం శాఖామంత్రి కుమ్మక్కయినారని.....

ఈ సమస్యపై చర్చ కొనసాగించడానికి ఈ దశలో శ్రీమతి అల్వా అనుమతి నిరాకరించారు.

దర్యాప్తు సంఘం: ఫక్రుద్దీన్ తిరస్కృతి

దత్ సంఘం నివేదిక వివరాల దృష్ట్యా బిర్లా సంస్థలపై ఆరోపణల దర్యాప్తుకు సత్వరి ఒక సంఘం నియమించడానికి ప్రభుత్వం అంగీకరించాలన్న సభ్యుల కోరికను ఆమోదించడానికి పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ నిరాకరించారు.

బిర్లా సంస్థలపై శ్రీ చంద్రశేఖర్ తమ వినతి పత్రంలో చేసిన ఆరోపణలపై దత్ సంఘం దర్యాప్తు ఫలితాలను రెండు వర్గాలుగా విభజించవచ్చునని శ్రీ అహమ్మద్ అన్నారు. ఇందులో కొన్ని అంశాల విషయంలో అక్రమాలు జరిగినట్లు "ప్రాథమిక సాక్ష్యం కేసు" ఉన్నదని సంఘం నిర్ణయించింది. ఈ సందర్భంలో అవసరమైన చర్యను ప్రభుత్వం గైకొంటుంది.

మరికొన్ని సందర్భాల విషయంలో, వాటికి సంబంధించిన అన్ని వాస్తవాలు తెలియకపోవడం వల్ల లేదా ఎదిరి పక్షం వాదన తెలియకపోవడం వల్ల సంఘం ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయలేకపోయింది. పీటి విషయమై దర్యాప్తు సంఘం నియమించాలని, మరో వ్యాజ్యం దర్యాప్తు జరపాలా అన్న విషయం పరిశీలించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

దత్ సంఘం నివేదిక చాలా పెద్దదిగా ఉన్నదని, ప్రభుత్వం ఈ వారలే కొన్ని నిర్ణయాలు చేసి వాటిని వివిధ మంత్రివర్గాలకు తెలియజేసిందని శ్రీ అహమ్మద్ తెలిపారు. వారి అభిప్రాయాలు తెలియగానే ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయం చేస్తుందని ఆయన చెప్పారు.

పారిశ్రామిక లైసెన్సింగ్ విధాన దర్యాప్తు సంఘం కూడా నివేదికను సమర్పించిందని, అందులో కూడా బిర్లా సంస్థల ప్రస్తావన ఉన్నదని ఆయన అన్నారు. పీటన్నింటి పరిశీలన పూర్తి అయిన తర్వాత తదుపరి చర్యలపై నిర్ణయం జరుగుతుందని ఆయన వివరించారు.

దర్యాప్తు సంఘం నియమించాలన్న కోరికను బలపరుస్తూ, అనుబంధ ప్రశ్నలు వేసిన వారిలో శ్రీయులు అర్జున్‌అరోరా, ఎం.పి. భార్గవా, ఎ.పి. జైన్, మోహన్‌ధారియా, భూపేశ్‌గుప్తా ఉన్నారు.

శ్రీ రాజనారాయణ ఒక ప్రశ్న వేస్తూ, "కొందరు ఉన్నతాధికారులను దర్యాప్తుపంచి శిక్షించాలని ప్రభుత్వం కోరుతున్నదా" అని అడిగారు.

ఈ సమస్యపై ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం చేయగలదని, ఈ నిర్ణయం ప్రభుత్వ నిష్పక్షపాతం గానే వ్యక్తిగత నిష్పక్షపాతం ఉండదని శ్రీ అహమ్మద్ తెప్పారు.

---o---

పంచన్‌లామా మరణించాడా ? టిబెటన్ కాందిశీకుల భావం

డెహ్రాడూన్, ఆగస్టు 25 : కొద్ది రోజుల క్రితం అప్పుళ్ళన్నవైన పంచన్‌లామా ఇంకా మాత్రం బ్రతికి ఉండి ఉండరని చైనీస్ అధికారులు ఆయనను నిర్బంధ కార్మికుల శిబిరంలో చిత్రహింస చేసి చంపారని ఇక్కడి టిబెటన్ కాందిశీకులు భావిస్తున్నారు.

పంచన్‌లామా భావి కార్యక్రమాలు ఆయన యోగ క్షేమాలు ఎరైలామాకు తప్పకుండా తెలుస్తాయని దలైలామాకు సన్నిహితుడైన ఒక టిబెటన్ నాయకుడు అన్నారు.

రాజకీయ వ్యాఖ్యానం

కాంగ్రెసు భవిష్యత్తు స్వరూపం

రాష్ట్రపతి ఎన్నికలో పచ్చిన పలితంతో సంప్రదాయసిద్ధంగా వస్తున్న కాంగ్రెసుసంస్థ శవపేటికపై చివరిమేకు దిగగొట్టడం జరిగింది. పాతకాంగ్రెసు నుసిలయిపోయిన బూడిదలో నుంచి కొత్తకాంగ్రెసు ఒకటి బయల్దేరుతుందా? ఉత్సాహం పరవళ్లుతొక్కుతున్న శ్రీమతి గాంధీ అనుయాయులు అప్పుడే కొత్తకాంగ్రెసు దుర్భవించినట్టు మాట్లాడుకుంటున్నారు శ్రీమతి గాంధీ అనుయాయుల సంఖ్య ఇప్పుడు తెండోపతెండాలుగా పెరిగిపోతుందని అనుకుంటున్నారు.

కొత్తకాంగ్రెసు పుట్టినట్టు మాట్లాడుకుంటున్నారంటే, శ్రీమతి గాంధీ పిలుపుమేరకు ప్రారంభించిన ఈ తరుణంలో ఆ అతిశయోక్తిని సహించి వద్దాము. కాంగ్రెసులోని, ఘనుల్లాలు ఇమముందు పని ఎత్తులపై ఎత్తులు పాత కాంగ్రెసును ఎలా సమాధి చేయాలి అనే విషయాన్ని మాత్రమే చిన్తయిస్తాయి.

తటస్థ పడిన నాటకంలో, కాంగ్రెసు వాదులు అత, భయాందోళనల సత్య పూగిసలాడుతూ నిజాన్ని ముఖముఖి ఎదుర్కోవడం జరిగింది. చేయవలసిన పని చేసి వేశాక—పలువురు కాంగ్రెసు ఎం.పీలు కాంగ్రెసు అభ్యర్థికి కాకుండా శ్రీ గిరికే తమ ఓట్లు వేశారు— కొంతవిరామం కనబడింది. పార్టీ చీలిపోవడం తథ్యం. ఆ ప్రమాదం కష్టోదుటకు వచ్చి నిలబడుటంతో కాంగ్రెసు వాదులు కాంగ్రెసు చీలిపోవడం గురించి ఆలోచించారు. కొంతమంది అప్పటికీ

శ్రీ నిహాల్ సింగ్

తమ పళ్ళను, చెవులను తామే నమ్మలేక పోయారు. వారు కాంగ్రెసు చరిత్రకున్న గౌరవనీయమైన కాంతిలో నుండి, చకచకా సాగి పోతున్న సంఘటనలను పరిశీలించి చూశారు. అనుకున్నట్టుగానే వారికి జ్ఞానోదయం కలుగకుండా పోయింది.

ఉభయవర్గాలనుండి కైటపడి, తాను మధ్యవర్తిగా ఉంటానని ముందుకు రావడానికి శ్రీ చవాన్‌కు మంచి అదునుచిక్కింది. మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ వసంతరావు పాటిల్ ఢిల్లీకివచ్చి యంగ్‌టర్క్‌ల అనబడే వర్గం ద్వారా శ్రీ చవాన్ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించారు.

అప్పట్లో శాంతి, పార్టీ సమైక్యతఅంటూ కబుర్లు చెప్పడం శ్రీమతిగాంధికి అభ్యసనగానే ఉన్నది. అదలా ఉండగా శ్రీ చవాన్ ఇదంతం చిత్రంగా కనబడింది. యువతరుల శ్రుక్కలలో చీలికలు ఉన్నట్టు ఈఉదంతం బైట పెట్టింది. వీరు వివిన్న తరవాలకు చెందిన కాంగ్రెసు వాదుల వర్గంగా తప్ప అంతకన్న ఎక్కువగా ఎన్నడూ లేరు. తమను తమ అభ్యుదయ భావాలను వాటి చెప్పుకోవడానికి వీరు ఒకటిగా కూడారు.

కాని ఈవర్గం వదులోదులుగా ఉన్నది. వీరిలో కొందరు, ఉదాహరణకు శ్రీ చంద్రశేఖర్, శ్రీ మోహన్ ధరియా ప్రభృతులకంగా శ్రీ చవాన్‌పట్ల భక్తి ప్రపత్తులు ఉన్నవారు. తరవాత వారు శ్రీమతి గాంధి నాయకత్వ పరిధుల్లో ఉంటూ శ్రీ వసంతరావ్ పాటిల్‌తో మాట్లాడారు.

శ్రీ చవాన్ శాంతిస్థాపనకు ఒకఫార్ములాను ప్రతిపాదించారు. ఇది ముఖ్యంగా ఉభయ పక్షాలు జరిగి పోయిన దానిని క్షమించాలని, మరిచి పోవాలని, పార్టీ క్రమశిక్షణను నిలబెట్టుకోవాల్సిందే కాని పార్టీ శ్రేయస్సుకు భంగం కలిగించే విధంగా కాదు అనేటటువంటి సూచన. ఈ పార్ములా ఫలించే అవకాశం ఎన్నడూలేదు. అయితే దీని పలితంగా ఒక సూచన విన బడుతూ వచ్చింది. ప్రధాని పదవికి శ్రీ చవాన్ పోస్టు పార్టీలో తిరిగి సమైక్యతను తెచ్చిపెట్టడానికి అది మంత్రదండంలా పనిచేయగలదని లాబీ వర్గాల వాటాన్నుకోవడం వినబడింది.

అయితే శ్రీ చవాన్ కృషి పూర్తిగా కొరగానిది కాలేదు. శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వం సమస్యలో అయిన సిండికేటుకు పట్టుతు యిస్తారు. అంటే సిండికేట్ నాయకులపట్ల తనకు స్నేహభావం ఉన్నట్టు ఆయన సూచించారు. సిండికేటుకు మద్దతుయివ్వాక ఆయన కాంగ్రెసు వర్గాలు రెండిటికిసమాన దూరంలో మధ్యస్థంగా తన స్థానాన్ని నిలిగి నిలబెట్టుకోవాల్సిన అత్యావశ్యకతను గుర్తించారు. ఈ కార్యంలో ఆయన చాలా వరకు కృతకృత్యులైనారు. ఇప్పుడు శ్రీ గిరి నెగ్గడంతో, పాత కాంగ్రెసు, శ్రీమతిగాంధి కులకు కన్న కొత్త కాంగ్రెసు మధ్య ఉన్నచీలింకుగా శ్రీ చవాన్ తనను తానుచూపించుకోవచ్చును. ఆయన జరిపే కృషి ఇంకా ఈవిధంగా ఉండవచ్చును.

శ్రీ గిరికి కావల్సిన ఓట్లను—పదిగ్గా ఎన్నికావాలో అన్ని ఓట్లను రాబట్టడానికి తనవైపుకు తిప్పుకోవడంలో శ్రీమతిగాంధి విజయాన్ని సాధించారు. ఇది రాజకీయ పరిగుణబాటు పద్ధతి తక్కువదేమీ కాదు. ఇందులో ఆమె ఎన్ని పుత్తి కళాజాతరాల్ని చూపించారు. ఆమె ప్రత్యర్థులు బాగా చెవక జిపోయారు. ఆమె నివాసగృహం వెలుపల రోజూ కట్టు దిట్టంగా సమావేశాలు జరిగేవి సమావేశాలు పూర్తి అయినాక ఆమె స్తోత్రితులను చేసుకోవడం, పార్లమెంటు సభ్యులను పచ్చిక చేసుకోవడం ప్రారంభించారు. ఆమె కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల బృందాలను అప్యాయించారు. ఆమెను పిరంగలా విమర్శిస్తూ వచ్చిన విమర్శకులను ఆమె జాగ్రత్తపడి అప్యాయించడం ఎదిరి పెట్టారు. ఈ పార్లమెంటు సభ్యులకు ఆమె జెండుకూరులో అగగొడవలంతా ఎలా జరిగింది? అనడంతా చెప్పారు. ప్రధాని పదవిని కాపాడేమిత్రం కుంపటులను అసు ఎలా ఎదుర్కొవాల్సి ఉన్నదో ఆమె వారికి చెప్పారు. ఈ సమావేశాలను గురించి ఉత్సాహవంతులైన ఆమె అనుయాయులు ఆమెకు చెప్పుకున్నారు. ఆమె రాష్ట్రపతి పోటీలకు ముందు ఈ సమావేశాలు జరిపివున్నట్లయితే కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల ఓట్లలో పెద్దమొత్తం ఓట్లను ఆమె శ్రీ గిరివైపుకే తిప్పివేయగలిగి ఉండేదనివారు అన్నారు.

పార్లమెంటు సభ్యులకు తెల్పిన వివరణలో శ్రీమతిగాంధి తన భవిష్యత్తు పథకాన్ని నిర్మించారు. పాతకాలపాలన్న ఈ వాయకత్వాన్ని పక్కకు నెట్టి వేశారని ఆరోపిస్తున్నారు. రెండు రాష్ట్రాలలో మిశ్రమ ప్రభుత్వంలో కమ్యూనిస్టుల వాటాదార్లను ఏడదియడానికి ఆమె చేసే ప్రయత్నాన్ని గురించి కమ్యూనిస్టులు ఏమని భావిస్తారో వేచి చూడాల్సిందే.

భవిష్యత్తులో పరిస్థితి ఏవిధంగా ఉంటుందో తెల్పుకున్న మలో ముఖ్యమైన సూచన ఉన్నది. శ్రీమతి గాంధి ముగ్గురి నాయకత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. తిరుగులేని వాయకురాలిగా ఆమె ఉంటారు. తన ప్రత్యర్థులపై ఎత్తులు వేయడానికి అల్పసంఖ్యాక వర్గాలు, హరిజనుల మద్దతుపై మద్దతులను సమకూర్చుకోవడానికి ఆమె శ్రీ జగ్జీవన్‌రాం, శ్రీవక్రుద్దీన్ అలీలను ఉపయోగించుకున్నారు. రాష్ట్రాలలోని వోటింగు పలితాల స్వరూపం ఈ పథకం విజయవంతం అయినట్టు గట్టిగా నిరూపించింది. మొత్తంమీద అల్పసంఖ్యాక వర్గాలు శ్రీమతి గాంధి పక్షం పహించారు. అంటే శ్రీ గిరి పక్షం పనిచేశారు.

రాష్ట్రాలలో రాష్ట్రపతి ఎన్నికలో జరిగిన వోటింగు, శ్రీమతి గాంధి భవిష్యత్తు సమస్యల స్వరూపాన్ని కూడా సూచించింది. మహారాష్ట్రలో తనకు మద్దతుకుబడి ఉన్నట్టు శ్రీ చవాన్ నిరూపించుకున్నారు. ఆయనను బలపర్చి పాలు చేయడానికి సంబంధించిన పథకాలను ఆమె అత్యంత జాగరూకతతో నిర్వహిస్తారంటే ఇది మరొక కారణం. గుజరాతలో శ్రీ మొరార్జీదేశాయ్‌కి పట్టుకుబడి ఉన్నది. ఇది కూడా శ్రీమతి గాంధి అతి యాయుల గౌరవానికి పాత్రమైనది కాని యి. పి.లో శ్రీమతి గాంధిని శ్రీ కమలాపతి త్రిపాఠీ ఎంతో అత్యాసంగా సమర్థించడం వల్ల శ్రీ గిరికి పెద్దమొత్తంలో వోట్లు తెచ్చిపెట్టిన చోట అప్పటిరత కొత్త పుట్టలో అడుగుపెట్టే పాచలు కనబడుతున్నాయి. రాష్ట్రపతి ఎన్నిక వ్యవహారంలో శ్రీ వి. వి. గుప్తా ఆమెను ద్విముఖంగా వ్యతిరేకించారు. దానితో తనను కాంగ్రెసు పక్షానికి అతను వాయకత్వం కొనసాగుతుందా అనేది పెద్ద ప్రశ్నగా తయారైంది. శ్రీ గిరిని తాను బలపరిచినందుకు తనకు మూల్యాన్ని చెల్లించాలని శ్రీ త్రిపాఠీ కోర్కారు.

ఆంధ్రలోని వోటింగు స్వరూపం, పార్టీ అదేశానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి అది తన విధి కాబట్టి మద్దతు లుచ్చారన్న మాచనలను ధృవపరిచింది. తెలంగాణ అనుమతిస్తే కన పదవిని నిలబెట్టుకోవడానికి ఆయనకు అట్టే సమస్యలు ఉండకూడదు. రాజస్థాన్‌లో కాంగ్రెసు అధ్యక్షుడికి లుచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి తనకున్న సామర్థ్యాన్ని శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిరూపించుకున్నారు. ఇది ఆయనకు శ్రీమతి గాంధిలకల సంబంధాన్ని ఏ విధంగా మారుస్తుందో చూడాలి.

* * *

రాష్ట్రపతి పోటింగు పలితం కోసం ఎంతో సేపు సెంట్రల్ హాల్లో కూచుకుని కూర్చున్న జాతీయోద్యమ మంత్రి ఒకరు వ్యాఖ్యానించారు. అప్పట్లో పురుళ్ళ వార్డు ముందు అదుర్దాగా కాచుకుని వుండే తండ్రుల్లా ఉన్నాం మేము.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

రాష్ట్రపతి పదవికి అభ్యర్థి నిర్ణయంలో జరిగిన గాథ

— మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : మాజీ ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ మున్న ఇక్కడ విలేకరుల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి పదవికి శ్రీ జగ్‌జీవన్‌రాం పేరును తాము ఎప్పుడూ సమర్థించలేదని తెలిపారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్ మరణానంతరం ఆయన వారసుని ఎన్నికను గురించి ప్రధాన మంత్రి, తాము చర్చించామనీ, అయితే ఈ చర్చ స్నేహంగా జరిగినదే మాత్రమేనని శ్రీ మొరార్జీ చెప్పారు. గిరిని ఉంచటమా అని తమను అడిగారంటూ, శ్రీ గిరిని గురించి ఇప్పుడు తాపేమీ చెప్పదలచుకోలేదన్నారు రాష్ట్రపతిగా ఎవరు ఎన్నికైనా రాష్ట్రపతి రాష్ట్రపతియే అన్నారు.

రాష్ట్రపతి అభ్యర్థి విషయమై శ్రీ మొరార్జీ ఇంకా ఇలా చెప్పారు.

"గాంధి తత జయంత్యుత్సవ సంవత్సరంలో రాష్ట్రపతిగా ఒక హరిజను ఉండాలని ప్రధాని భావిస్తే, అందుకు ఇద్దరుమాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు శ్రీ జగ్‌జీవన్‌రాం, రెండవవారు శ్రీ సంజీవయ్య, శ్రీ సంజీవయ్య యువకుడు రాష్ట్రపతి తర్వాత ఆయన ఏమి చేస్తారు ?

"కొన్ని రోజుల తర్వాత ఈ విషయంపై మరల చర్చ జరిగింది. రాష్ట్రపతి పదవికి నిలబడడానికి తనకు ఇష్టంలేదని శ్రీ జగ్‌జీవన్‌రాం ఒక ప్రకటన చేశారని ప్రధాన మంత్రి నాతో చెప్పారు. తన కిష్టంలేదని ఆయన కూడా చెప్పారు.

నిలబడడానికి ఆయనకు ఇష్టం ఉందో లేదో నాకు తెలియదని నేను చెప్పాను ఆయనను నేను ఎందుకు సమర్థించలేనో, ప్రధానికి చెప్పాను. వాటిని బయటపెట్టడం నా అభిమతంకాదు.

"బెంగుళూరులో పార్లమెంటరీ బోర్డు సమావేశానికి అరగంట ముందు 12—15 గంటల సమయంలో ప్రధాన మంత్రితో చర్చించారు. మీటింగుకు ముందు ఆమె కలిసి కున్న వారిలో నేనే ఆఖరివాడిని. అంతకు ముందు బహుశ ఆమె శ్రీ కామరాజును కలిసి కొని ఉంటారు. నేను శ్రీ జగ్‌జీవన్‌రాం, పేరు సూచించినట్లు ప్రధాని చెప్పారని శ్రీ కామరాజ నాతో అన్నారు. తాను శ్రీ సంజీవరెడ్డిని బలపరుస్తున్నానని శ్రీ కామరాజ చెప్పారు. నేను జగ్‌జీవన్‌రాంను సమర్థిస్తున్నట్లు శ్రీ కామరాజతో ఎలా చెప్పాలని ప్రధాన మంత్రిని అడిగారు.

"పార్లమెంటరీబోర్డుసమావేశంలో ప్రధాన మంత్రి మొదట శ్రీ గిరి పేరు పేర్కొన్నారు, తర్వాత ఎదులుకున్నారు. శ్రీ జగ్‌జీవన్‌రాం పేరును పరిశీలించవలసిందని ఆ తర్వాత ఆమె చెప్పారు. శ్రీ రెడ్డికి అనుకూలంగా ఏకాభిప్రాయం ఉన్నట్లు శ్రీ పాటిల్ చెప్పారు. అందు అభిప్రాయాన్నిబట్టి నిర్ణయం జరగలేదని, యోగ్యత, అయోగ్యతలను గురించి చర్చించారని మేము చెప్పాం.

"రంగంలో రెండు పేర్లు ఉన్నాయి. ఉభయ పక్షాలూ తమ అభ్యర్థిని గురించి పట్టుదలగా ఉన్నారు. అందువల్ల ఏకగ్రీవమైన అభిప్రాయానికి అవకాశంలేదు. ఏకగ్రీవాభిప్రాయమైనా ఉండాలి,లేదా మెజారిటీ నిర్ణయమైనా జరగాలి. అంతకు మించి ఏది సాధ్యం ?

గతంలో శ్రీ జహీర్‌లాల్ రాష్ట్రపతి పదవికి అభ్యర్థి విషయంలో మెజారిటీ అభిప్రాయాన్ని అంగీకరించారు. కాని ప్రధాని శ్రీమతి గాంధి శ్రీ నెహ్రూ చూపిన ప్రజాస్వామ్య దోరణిని అనుసరించలేదు.

ఈ అభ్యర్థి విషయంలో నిర్ణయాన్ని తాను అంగీకరించనని ఇందువల్ల తీవ్ర పరిణామాలు రాగలవని బెంగుళూరు పార్లమెంటరీ బోర్డు సమావేశంలోనే ప్రధాని అన్నారు. ఇప్పుడు తీవ్ర పరిణామాలే వచ్చాయి.కదా.

బ్యాంకుల జాతీయ కరణను నేను వ్యతిరేకించాను ఇది కమ్యూనిజం అని కూడా నేను అనను. సమాజం అదుపు ఫలితాలు బాగుండక పోతే జాతీయకరణకు ప్రతిపాదిత గం నని నేను స్పష్టంగా చెప్పాను.

ఇందు ంద అర్డినెన్సును జారీ చేయడం సమర్థనీయమే అయితే యింతకు తగిన సన్నాహం లేకుండా యీ పని చేయడం జరిగింది.

ప్రధానమంత్రినివిమర్శించినందుకు శ్రీమతి తారకేశ్వరి సిన్హా శ్రీ పాటిల్‌పై క్రమశిక్షణ చర్య ఎందుకు తీసుకోలేదని ఒక విలేకరి ప్రశ్నించాడు. ప్రధాన మంత్రిని విమర్శించకుండా తమ మద తుదారయిన శ్రీమతి సిన్హాను ఎందుకు వారించలేదని కూడా మొరార్జీని ప్రశ్నించారు.

శ్రీ దేశాయ్ ఇవాబిస్తూ యిలా అన్నారు. ఆమె నన్ను సమర్థించి ఉండవచ్చు. కాని నేను పార్లమెంటులోగాని వ్యవహారాల రంగంలో విప్లవాన్ని గురించి చేసిన ప్రసంగానికి ఆమె నన్ను విమర్శించారు. ఆమె స్వతంత్ర

బ్యాంకుల జాతీయంలో భయాందోళనకు తావులేదు

స్టేటుబ్యాంకు అధ్యక్షుని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : 14 పెద్ద బ్యాంకులను జాతీయం చేయడం వల్ల ప్రభుత్వరంగ పరిశ్రమలు, బ్యాంకింగు సంస్థల పరస్పర సంబంధానికి దారితీస్తుందని, ప్రభుత్వ పెట్టుబడి గుత్తాధిపత్యానికి వీలు కల్పిస్తుందని గల భయాలను స్టేటు బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఆర్.కె. తల్వార్ మొన్న ఉపన్యసించారు.

ప్రభుత్వరంగంలోను ప్రయివేటు రంగంలోను గల పరిశ్రమలకు దీర్ఘకాలిక ఋణాల ఇవ్వడానికి భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకును ప్రత్యేకంగా నెలకొల్పినట్లు ఆయన చెప్పారు. అందువల్ల దీర్ఘకాలిక పెట్టుబడి విషయంలో జాతీయం చేసిన బ్యాంకులు పెద్ద పాత్రను నిర్వహించవన్నారు.

హైదరాబాద్ స్టేటు బ్యాంకు పద్మశ్రీ తల్వార్ పత్రికా విలేకరులు ఏకూపేశంలో ప్రసంగించారు. దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వడానికి గట్టి షరతులను పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు విధించిందని ఆయన అన్నారు. దీని వెనుక తెల్లిస్తున్న పరిశ్రమలు మాత్రమే ఈ ఋణానికి అర్హులు. పెట్టుబడికి సంబంధించిన ఒక నిష్పత్తిలో ఋణ మొత్తం నిర్ణయించబడుతుంది.

నష్టకారు రైతుకు, చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పేవారికి పరపతి ఎక్కువగా సులభంగా అభ్యం కావడానికి పెద్ద బ్యాంకుల జాతీయీకరణ దోహదపడగల్గ అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరిచారు.

వంటలపై ఋణం విషయంలో స్టేటు బ్యాంకు వారి గల ఒక్క సంవత్సర అనుభవం ప్రోత్సాహకరమైన ఫలితాలనిచ్చినట్లు తెలిపారు.

మన్నిక కలిగి ఉత్పత్తి దాయకములు గాని రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్లు మొదలయినవాటికి పెద్ద పట్టణాలలో ఋణాలు ఇవ్వడాన్ని ప్రోత్సహించడం స్టేటు బ్యాంకు విధానం కాదని శ్రీ తల్వార్ చెప్పారు. అయితే పెద్ద లక్ష్య అంతకు తగ్గిన జనాభా గల చిన్న పట్టణాల విషయంలో కొంత మినహాయింపు ఉంటుంది. అలాంటి ఋణాలు వినియోగదారుల వస్తువుల గిరాకీని పెంచుతుంది. పరోక్షంగా ఇతర రంగాలకు తగినంత ప్రయోజనం కలుగుతుంది. ప్రత్యేకం అనేదేమీ లేదు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మిగిలిన 14 బ్యాంకులలోను పోటీ చేయవలసి ఉంటుందని ఆది మరింత సమర్థవంతమైన సేవకు పద్ధతుల కోసం ఉంటుందన్న అభిప్రాయాన్ని శ్రీ తల్వార్ వ్యక్తపరిచారు.

జాతీయం చేసిన బ్యాంకుల మధ్య పోటీ పోటీ ఉండదన్నారు. హైదరాబాద్ స్టేటు బ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ పి. జగన్నాథరావుకూడా పత్రికా విలేకరుల గోష్ఠికి హాజరయినారు.

లఘు పరిశ్రమలకు, వ్యవసాయానికి సంబంధించిన ఋణాల విషయంలో గల అనుభవానికి సంబంధించి బదులు చెబుతూ జూన్ 30 తో పూర్తి అయిన సంవత్సరంలో హైదరాబాద్ స్టేటు బ్యాంకు స్థానిక కార్యాలయాలు లఘుపరిశ్రమల రంగానికి 24 కోట్లు పరపతి ఇచ్చాయి. వ్యవసాయరంగానికి కేటాయించిన అయిదు కోట్లులోను రైతులు సగం తీసుకున్నారన్నారు.

శ్రీ తల్వార్ ఇక్కడనుంచి బయలుదేరి వెళ్లారు.

——:o:——

మంత్రుల పర్యటన

మంత్రి శ్రీ భగవంతరావు

వేటేత, సహకార వ్యవసాయశాఖల మంత్రి శ్రీ ఎ. భగవంతరావు 24 వ తేదీన నివాసంలో గన్నవరం వెళ్లారు. అక్కడనుంచి పేరేచెర్ల వెడతారు. మరురోజు పేరేచెర్లలో జూనియర్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారు. రాజమండ్రి సహకార స్పిన్నింగ్ మిల్లును సందర్శిస్తారు 26 వ తేదీన పిఠాపురం జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. మరురోజు సహకార స్పిన్నింగ్ మిల్లును సందర్శిస్తారు 26 వ తేదీన పిఠాపురం జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. 27 వ తేదీన విశాఖపట్నం, సెందుర్తిలో వెడతారు. 28వ విశాఖ రేవును సందర్శిస్తారు. 29 వ తేదీన భీమవరం, 30 వ తేదీన సెందుర్తి, 31 వ తేదీన విమానంలో విశాఖపట్నంనుంచి హైదరాబాద్ వస్తారు.

మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు

ఆంధ్రశాఖ మంత్రి శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు ఆగస్టు 24 తంగేడు వెళ్లారు. మరురోజు కోటారుట్ల పంచాయితీ సమితి ఏర్పాటు చేసిన స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 26 వ తేదీన పిఠాపురం కళాశాల ఉత్సవానికి హాజరవుతారు. అక్కడనుంచి దర్శపురం వెడతారు. మరురోజు తంగేడుకు వస్తారు.

మంత్రి శ్రీ అప్పలనాయుడు

మత్స్యపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. ఎస్. అప్పలనాయుడు 24 వ తేదీన రామచంద్రపురం వెళ్లారు. మరురోజు శ్రీ రంగపట్నం సందర్శిస్తారు.

కాకినాడ మత్స్య క్షేత్రాన్ని సందర్శిస్తారు. 26 వతేదీన పిఠాపురం జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. 27 వ తేదీన విశాఖపట్నం, సెందుర్తిలో వెడుతారు. 28వ తేదీన భీమవరం, సెందుర్తి, 29 వ తేదీన విజయవాడ, 30 వ తేదీన సెందుర్తి, 31 వ తేదీన విమానంలో విశాఖపట్నంనుంచి హైదరాబాద్ వస్తారు.

బిర్లా సాంస్కృతిక కేంద్రం

రెవిన్యూమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : కాలబుర్గి పద్ద ఒక మందిరం, ఆడిటోరియం, గ్రంథాలయంలతోపాటు ఒక సాంస్కృతిక కేంద్రాన్ని నెలకొల్పాలని బిర్లా సోదరులు హిందూస్తాన్ ధరాసంస్థవారు చిత్తశుద్ధితో ఉన్నారని రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న శాసనసభలో చెప్పారు. భూమిసంబంధమైన అధినియమాలు, సంస్థవారు సమర్పించిన గమూనాల ఎత్తిపిలన ఆలస్యానికి కారణమయారు.

రిట్జ్ హోటలుకు ఎదురుగల కాలబుర్గి కొండపై 13 ఎకరాల స్థలాన్ని హిందుస్తాన్ ధరాసంస్థవారికి 1965 జనవరి 27 న యిచ్చడం జరిగిందని సాంస్కృతిక కేంద్రంగా నెలకొల్పాలనేదానికి చర్చం చేశారని శ్రీ మహానందకు సమాధానం చెప్పారా రెవిన్యూమంత్రి అన్నారు.

సంస్థకు ప్రభుత్వానికి మధ్య ఒప్పందం కుదరని, దానిని సభవారిముందుంచడం జరిగిందని మంత్రి చెప్పారు.

తాత్కాలికపు రోడ్డును, సామాగ్రి గోదాములు వేయడానికి కొండపైకి పెట్టుకున్న సంస్థ కట్టించిందన్నారు. నిర్మాణానికి ముందిరాకి సంబంధించిన ప్లానుల ఆమోదం ప్రభుత్వం నుంచి వారు కోరారు.

ఉత్తరాది శిల్పసంప్రదాయ సంబంధించిన సమూనాలను, సంస్థవారు రూపొందించారని అనుబంధ ప్రశ్నలకు మంత్రి చెప్పారు. దక్షిణాది సాంప్రదాయానికి సంబంధించినదిగా ఉండాలని రాష్ట్రప్రభుత్వ అధికారులు భావిస్తున్నారన్నారు. ఈ అంశం పరిశీలనలో ఉంది. సంస్థవారికిచ్చిన 13 ఎకరాలలోను కొంత తమదని కొందరు ప్రయివేటు వ్యక్తులు పేర్కొంటున్నారు. 13 ఎకరాలలో మూడు నాలుగు ఎకరాలు వివాదగ్రస్తం కానిది. మిగతాదానికి పేపీలు ఉన్నాయి. వాటిని పరిశీలిస్తున్నారు.

ఒక ప్రత్యేక మతానికి సంబంధించిన దేవాలయానికి నిర్మించడంలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకో దన్నారు. కొంతమంది ప్రజలకు వీలు చేకూర్చేదయినా ప్రజలకు మంచి చేస్తామంటే వారికి తోడ్పడడానికి ప్రభుత్వం వెనుకాడ దన్నారు.

నిర్మించనున్న సాంస్కృతిక కేంద్రం అని మతాలవారికి ప్రవేశాన్ని కలుగజేస్తుందో లేదో తాను చెప్పజాలమన్నారు. అన్ని మతాలవారికి సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని తాను భావిస్తున్నా మన్నారు.

ఆలస్యానికి భూమి సంబంధమైనవాక్కులు, నిర్మాణం సమూనాల పరిశీలన కారణమని శ్రీ మహానందకు సమాధానం చెపుతూ మంత్రి అన్నారు.

సంస్థలో ఉన్నవారెవరని శ్రీ జి. శివయ్య అడిగారు.

కాలాపహాడ్‌వద్ద సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయాలని బిర్లా సోదరులు డబ్బు కేటాయిస్తున్న సంస్థవారు చిత్తశుద్ధితో ఉన్నారని మంత్రి చెప్పారు.

తాత్కాలిక ఉపాధ్యాయుల సమస్య

శాసనసభ్యుల ప్రశ్నల పరంపర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : జిల్లాపరిషత్ స్థాయిలో ఉపాధ్యాయుల నియామకం విషయంలో జరుగుతున్న అవకతవకలపై నేడు శాసనసభలో అన్నిపక్షాల సభ్యులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, యీ విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ టి. సి. రాజన్ ప్రస్తుతం జిల్లాపరిషత్తులో ఉపాధ్యాయులను నియమించడానికి అన్న ఎన్నిక సంఘాలు ప్రభుత్వం రద్దు చేస్తున్నదా అని అడిగినప్పుడు యీ ప్రస్తావన వచ్చింది.

సభ్యుల ప్రశ్నల అనంతరం సభాపతి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి జోక్యం చేసుకుని ప్రభుత్వం యీ విషయంలో ప్రస్తుత రీతి సమాచారాలు పూర్తిఅయేలోగా ఒక నిర్ణయానికి వచ్చి ప్రకటించాలని సూచించారు.

ఈ ఎన్నిక సంఘాలు రద్దుచేసే ప్రశ్న లేదని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి చెప్పారు.

అనేకమంది ప్రతిపక్ష సభ్యులు జిల్లా పరిషత్‌లలో ఉపాధ్యాయులను సంవత్సరాల తరబడి తాత్కాలిక ప్రాతిపదికపై నియమిస్తున్నారని, జిల్లాపరిషత్‌లు అధ్యక్షులు యితర పెద్దకుటుంబాల స్థానిక నాయకులకు సంబంధించినవారు ఎవరయినా వచ్చినప్పుడు యీ తాత్కాలిక ఉపాధ్యాయులను తొలగించి వారిని నియమించుకోవడం జరుగుతున్నదని ఫిర్యాదు చేశారు. ఈఆరోపణను కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య బలపరుస్తూ యీ ఆశ్రితపక్షపాతాన్ని ఆరికట్టాలంటే ప్రస్తుత విధానం మారాలని అన్నారు. ఏదో కొంత గడువు నిర్ణయించి ఆ గడువు దాటిన తరువాత ఉపాధ్యాయుల పదవులు శాశ్వతం చేయాలని సభ్యులు కోరారు.

సభ్యులు చేసిన ఆరోపణలు వాస్తవ విరుద్ధమైనవని మంత్రి శ్రీ రామస్వామి అన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఉపాధ్యాయుడు కూడా తాత్కాలిక ఉద్యోగిగా ఆరునెలకు మించి ఉండడానికి వీలులేదని ఆయన అన్నారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి జోక్యం చేసుకుంటూ, యీ సమస్య ప్రతిసమూపేశంలోను ఎదురవుతున్నదని మంత్రి యీ విషయాన్ని గురించి గట్టిగా ఆలోచించి ఒక నిర్ణయం ప్రకటించడం అవసరమని అన్నారు.

ఆరునెలలకు మించి తాత్కాలిక పదవిలోనే ఉపాధ్యాయుడు ఉంటే అందుకు బి. డి. ఓ. బాధ్యుడు కాగలడని, అటువంటి సందర్భాలు ఉంటే వివరించి యికముందు జరుగకుండా సానుభూతితో చూడమని ఆదేశిస్తున్నామని మంత్రి అన్నారు.

ఈ సమాధానంతో మరింత నిరుత్సాహపడిన సభ్యులు మళ్ళీ లేచి ప్రశ్నలు చేస్తుండగా ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయంచేసి, మంత్రి దానిని యీ సమావేశంలో సభకు ప్రకటించాలని సభాపతి కోరారు.

నల్గొండ జిల్లా అభివృద్ధికి పంచవర్ష ప్రణాళిక తయారీ

పరిషత్ సమావేశంలో మంత్రి వాసుదేవరావు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నల్గొండ, ఆగస్టు 25 : ప్రతి శాఖకు జిల్లాస్థాయిలో పథకాలను రూపొందించాలని దీక్షాయుతమైన కృషి జరిగితే నల్గొండ అభివృద్ధిని సాధించగలమని సమాచార, ప్రజా సంబంధాల శాఖామంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు మొన్న శుక్రవారం జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

మన్నే అయిదేండ్లకు జిల్లా అభివృద్ధికి ప్రణాళికలను రచించుకోవాలని ఆయన సూచించారు.

ఎస్.జి.పి. ల పాడుకు బాధితులను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వారి పూర్తి సహకారం తమకు అవసరమని ఆయన చెప్పారు.

ప్రభుత్వ పథకాలు, నిర్మాణాలు, కార్యక్రమాల విషయంలో గల అపోహలను సవరించి, ప్రజలకు ఎప్పటికప్పుడు అభికారులను ఆదుకో కోరారు.

తంగుడు జాతిని నమ్మిక్యం చేసి కృషి చేస్తే మన జిల్లా, తాలూకా, గ్రామం అభివృద్ధి అవుతుందన్నారు. తెలుగు ప్రజలు ఇప్పటికే ఎంతో సమైక్యతకి గురి అయినారని, సమగ్ర రాష్ట్రంలోనే తెలంగాణా అభివృద్ధి సక్రమంగా జరుగగలదని ఆయన చెప్పారు.

సమావేశానికి జిల్లాపరిషత్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ ఉప్పల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. పరిషత్ సభ్యులయిన శ్రీ పి. పురుషోత్తమరెడ్డి, శ్రీ ఎ. వాసుదేవరావు మంత్రులయినందుకు పరిషత్ అభినందిస్తూ తీర్మానించింది. పాఠశాలలు, కళాశాలలు సక్రమంగా పనిచేయడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించవలసిందిగా విద్యా సంస్థలను పెద్దలను కోరుతూ పరిషత్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని జిల్లాలోని మూడు మునిసిపాలిటీల అభివృద్ధికి 10 లక్షల రూపాయలను కేటాయించాలని రామన్నపేటలో 25 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఒక లక్ష రూపాయలను నందికొండ చేయాలని మరికొన్ని తీర్మానాలతో ప్రభుత్వాన్ని కోరారు.

నల్లగొండ జిల్లాలో రైల్వే లైను పథకం

జిల్లా కలెక్టరుతో రైల్వే ఇంజనీర్ల చర్చ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి

నల్లగొండ, ఆగస్టు 25 : నల్లగొండ జిల్లాలో తలపెట్టిన రైల్వే లైను నిర్మాణ పథకం గురించి జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. గ్రే వర్‌తో దక్షిణ మధ్యరైల్వే సర్వేవిభాగానికి చెందిన చీఫ్ ఇంజనీరు శ్రీ పి. వి. రాఘవరావు, డివిజనల్ ఇంజనీర్ శ్రీ సి. ఎన్. రెడ్డి ఇటీవల చర్చలు జరిపారు

సర్వేకు సంబంధించిన కొంత కార్యక్రమం ఇదివరకే ముగిసిందని, చీఫ్ ఇంజనీర్ తన నివేదికను రైల్వే బోర్డుకు త్వరలో సమర్పించనున్నారని వీరు జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు.

నడికోడ నుంచి వాడపల్లి, మిర్యాలగూడ, తిప్పర్తి, నల్లగొండ, నార్కెట్‌పల్లి, చిత్యాల, రామన్నపేట, భువనగిరి మీదుగా పికింద్రాబాద్ వరకు రైల్వే లైను నిర్మించడానికి సర్వే జరిగింది.

రైల్వే లైను పోయే ప్రాంతంలో పారిశ్రామిక, వ్యవసాయరంగాల అభివృద్ధికి గల అవకాశాలను గురించి కూడా చీఫ్ ఇంజనీర్ వివరంగా చర్చించారు.

నిర్మించే లైనులో హుజూర్‌నగర్, కోదాడలను కూడా చేర్చాలని జిల్లా కలెక్టరు కోరారు.

వాడపల్లి వద్ద సిమెంటు ఫ్యాక్టరీ నెలకొల్పడానికి అవకాశాలు కలవని ఈ చర్చలలో పాల్గొన్నవారు పారిశ్రామిక ప్రదర్శన స్థితి పాల్గొన్నవారు తమ కనుగొన్నవారు పారిశ్రామిక అభివృద్ధి ఇక్కడ ఇక్కడ పాల్గొనాలని తమ కనుగొన్నవారు తెలిపారు.

వోతీరామ్‌జీ మఠం అధిపతిపై అసెంబ్లీ విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 25 : తిరుపతిలో ఉన్న శ్రీ వోతీరామ్‌జీ మఠం వ్యవహారాలలో అవకతవకలు జరుగుతున్నాయని ప్రభుత్వం ఈ మఠాధిపతి విషయంలో కఠినంగా వ్యవహరించాలని మొన్న శాసనసభలో సభ్యులు చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో దేవాదాయ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు శ్రీ జి. శివయ్య, శ్రీ ఎ. కాశ్యరెడ్డి వేసిన ప్రశ్నలకు జవాబుగా ఈ మఠాధిపతి దివ్య దర్శన్ రాంచన్‌జీ సత్ నిర్వహణలో అనేకవైన అవకతవకలు జరుగుతున్నాయని ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచనలు చేస్తోందని అన్నారు

విద్యార్థులను గురించి ప్రస్తావిస్తూ, వారి వెంటనే పాఠశాలలకు, కళాశాలలకు హాజరు కావడానికి అనువైన వాతావరణం ఏర్పడడానికి తగ్గినదీ విద్యార్థి వాయులు, ఉపాధ్యాయ వాయులు ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం ఒకటి జరగడం అత్యవసరమని శ్రీ రామచారి సూచించారు

విద్యావృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిజరు దం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.

వారిజనులను విద్యావంతులను చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి హరిజనవాడలో ఒక పాఠశాలను ఏర్పాటు చేయాలని, అనేక గ్రామాలలో హరిజనులను ఇంకా అంటరానివారినిగానే చూడడం జరుగుతోందని శ్రీ అప్పిరెడ్డి జోగెడ్ (కాం) విస్పష్టపరచాల్సిన కోసిసారిస్తూ చెప్పారు.

తెలంగాణాకు జరిగిన అన్యాయానికి తెలంగాణా మంత్రులే కారణమని, శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైన ప్రభుత్వం అది కారణమంటి తొలగాలని శ్రీ పైడా వెంకట నారాయణ అన్నారు.

శ్రీ అప్పల నాయు డు (కాం) శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్లు జరుపుతున్న కీలక కృత్యాలను వివరిస్తూ, పోలీసులు మరింత దృఢతతో పనిచేయడం అవసరమని అన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు పట్టబద్ధమైన అధికారులగల ఒక అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయాలన్నారు.

తెలంగాణా ప్రజాభిప్రాయం

శాసనమండలిలో చర్చన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : తెలంగాణాలో గత ఎనిమిది మాసాలుగా ప్రజల సమస్యలను పరిష్కరించడంలోను, శాంతిభద్రతలను కాపాడడంలోను విఫలం అయిన రాష్ట్ర ప్రభుత్వం పదవినుంచి దిగిపోవాలని, రాష్ట్రపతిపాలన వెంటనే విధించబడాలని ఇవాళ శాసనమండలిలో ఉపాధ్యాయుల ప్రతినిధి శ్రీ వి. పి. రాఘవాచారి చెప్పారు.

శాసనసభను రద్దుచేసి మధ్యంతర ఎన్నికలు జరపడం అవసరమని, అందువల్ల ప్రజాభిప్రాయం మీదటే తేలుతాయనుకుంటున్నాయని ప్రభుత్వం ఈ మతాధిపతి విషయంలో కఠినంగా వ్యవహరించాలని మొన్న శాసనసభలో సభ్యులు చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో దేవాదాయ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు శ్రీ జి. శివయ్య, శ్రీ ఎ. కాశ్యరెడ్డి వేసిన ప్రశ్నలకు జవాబుగా ఈ మఠాధిపతి దివ్య దర్శన్ రాంచన్‌జీ సత్ నిర్వహణలో అనేకవైన అవకతవకలు జరుగుతున్నాయని, ఈ విషయంపై ఆలోచనలు చేస్తోందని ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని మొన్న శాసనసభలో సభ్యులు చెప్పారు.

ఎనిమిది మాసాలుగా ఉద్యమం సాగుతుండగా ఇంతవరకు ఒక్క పరిష్కార చర్యనైనా చిత్తశుద్ధితో ప్రభుత్వం చేపట్టకపోవడం అత్యంత నిరాకరమైన విషయమని ఆయన చెప్పారు. పరిష్కారకృషి లేకపోగా, అమాయక ప్రజానీకంపైన పోలీసుల దమనకాండ అత్యంత గర్హనీయమని శ్రీ రాఘవాచారి ఆక్షేపంతో చెప్పారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నిలబడేని దుస్థితి ఏర్పడిందని అన్నారు.

విద్యార్థులను గురించి ప్రస్తావిస్తూ, వారి వెంటనే పాఠశాలలకు, కళాశాలలకు హాజరు కావడానికి అనువైన వాతావరణం ఏర్పడడానికి తగ్గినదీ విద్యార్థి వాయులు, ఉపాధ్యాయ వాయులు ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం ఒకటి జరగడం అత్యవసరమని శ్రీ రాఘవాచారి సూచించారు

కార్పొరేషన్‌కు గ్రాంట్ల మంజూరులో రాజకీయ పరిగణనలు తగవు

ప్రభుత్వానికి హైదరాబాద్ మేయర్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25 : హైదరాబాద్ నగరపాలక సంఘం తన అభివృద్ధి పథకాలను అమలు జరపడానికి వీలుగా దాని ఆదాయంలో 50 శాతం మొత్తాన్ని ఎత్తుకు ఎత్తు గ్రాంటుగా 15 సంవత్సరాలపాటు ఇవ్వాలని నగర మేయర్ శ్రీమతి కుముద్ నాయక్ విన్న రాష్ట్రప్రభుత్వానికి సూచించారు.

నగరపాలక సంఘానికి గ్రాంట్లను మంజూరుచేసే విషయంలో రాజకీయ పరిగణనలు కొలబద్ద కారాదని ఆమె పేర్కొన్నారు.

ప్రత్యేక తెలంగాణాను కోరుతున్న ప్రముఖ నాయకురాలైన శ్రీమతి నాయక్ సజనీరాలం ఆగస్టు 28 న సుగుస్తుంది. ఆ సందర్భంగా శ్రీమతి నాయక్ నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగించారు.

కొన్ని మునిసిపల్ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వమే వసూలు చేసుకోవడంవల్ల నగరపాలక సంఘానికి రావాల్సిన 63 లక్షల రూపాయల ఆదాయం నష్టం జరిగిందని ఆమె చెప్పారు. నష్టం సమయంలో ప్రభుత్వం చెల్లించిన పరిహారాన్ని లెక్కలోకి తీసుకొన్నా కూడా ఇంతమొత్తం వచ్చిన దన్నారు.

రాష్ట్రప్రభుత్వమేమో తాము వసూలు చేసుకొనదిన మన్నులన్నింటిని కేంద్రం తీసుకోవలదని ఆరోపిస్తున్నదని, కాగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు రావలసిన మన్నులను తాము వసూలు చేసుకొంటున్నదని ఆమె ఆరోపించారు.

ఆగస్టు 28 న తేదీన జరుగనున్న మేయర్ సమావేశంలో నగరపాలక సంఘం సభ్యులందరూ సంఘటితమై పనిచేసి, తెలంగాణా అందోళన సందర్భంగా అతిక్రమ్య నాయిన సభ్యులను పదవులనుంచి తొలగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

శాసనసభ్యులపై వృత్తి పన్ను సమస్య

శాసనసభ్యులపై వృత్తిపన్ను విధించే అధికారం మునిసిపాలిటీలకు లేదని ప్రభుత్వం తెలియజేస్తున్నదని శ్రీమతి నాయక్ అన్నారు.

ఈ సమస్య కొన్ని రోజులక్రితం శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది. ఈ సభ్యులు మునిసిపల్ పరిధిలోనివారు కనుక వారిపై వృత్తిపన్ను వేయాలని, శాసనసభ్యులు ఈ వృత్తిపన్ను అని అడిగారు.

దానికిగాను ఈ సమస్యను తాను ఎలా పరిష్కరిస్తున్నానని, శాసనసభ్యులన్ని సభ్యులు విధింపుల తమకు పన్నులు వసూలు చేయకపోవడంవల్ల నగరపాలక సంఘానికి రావాల్సిన 63 లక్షల రూపాయల ఆదాయం నష్టం జరిగిందని ఆమె చెప్పారు. నష్టం సమయంలో ప్రభుత్వం చెల్లించిన పరిహారాన్ని లెక్కలోకి తీసుకొన్నా కూడా ఇంతమొత్తం వచ్చిన దన్నారు.

రాష్ట్రప్రభుత్వమేమో తాము వసూలు చేసుకొనదిన మన్నులన్నింటిని కేంద్రం తీసుకోవలదని ఆరోపిస్తున్నదని, కాగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు రావలసిన మన్నులను తాము వసూలు చేసుకొంటున్నదని ఆమె ఆరోపించారు.

ఆగస్టు 28 న తేదీన జరుగనున్న మేయర్ సమావేశంలో నగరపాలక సంఘం సభ్యులందరూ సంఘటితమై పనిచేసి, తెలంగాణా ఆందోళన సందర్భంగా అతిక్రమ్య నాయిన సభ్యులను పదవులనుంచి తొలగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

అన్ని సౌకర్యాలతో జైలు నిర్మాణం

శ్రీమతి కుముద్‌నాయక్ కలలే నిజమైతే నగరంలో అన్ని సౌకర్యాలగల జైలు ఒకటి అవతరిస్తుంది.

తెలంగాణా ఆందోళన సందర్భంగా జైలు జీవితాన్ని కొన్నాళ్ళు చవిచూసిన శ్రీమతినాయక్ కనీస సౌకర్యాలున్నప్పుడు ఒక జైలును నగరపాలక సంఘం నిర్మించి ప్రభుత్వానికి అప్పగించాలని చెప్పారు.

దీనివల్ల భవిష్యత్తులో జైలులోకి వెళ్లే వారులు ప్రాథమిక సౌకర్యాలతో జీవించడానికి వీలవుతుం దన్నారు

5000 మంది దివ్యాంగులు

ఇండియానాలో 5000 మంది దివ్యాంగులు ఉన్నారని, వారిలో 1000 మంది కుష్ఠురోగులని ఆమె చెప్పారు.

ఇటువంటివారు రాష్ట్రానికి వచ్చిన ఈ దివ్యాంగులకు నగర పాలకసంఘం సాలుకు రెండులక్షల రూపాయలను ఖర్చు పెడుతున్న దన్నారు

నగరపాలక సంఘానికి ఇచ్చే గ్రాంటును 20 లక్షల రూపాయల నుంచి 40 లక్షల రూపాయలకు పెంచినందుకు ముఖ్యమంత్రిని, పురపాలకశాఖామంత్రిని ఆమె అభినందించారు. ఈ సెషన్లో పాలకవర్గం ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపుతామని శ్రీమతి నాయక్ చెప్పారు.

——:o:——

మహబూబ్ నగర్‌లో క్రీడల స్టేడియం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25 : మహబూబ్ నగర్‌లో మూడు లక్షల రూపాయల వ్యయంతో బహుళార్థసాధక క్రీడల స్టేడియం ఏర్పాటు చేస్తారు. (ప్రస్తుత అర్బన్), సైన్సు కళాశాలను ఆనుకుని ఉన్న స్థలంలో అభివృద్ధి జరిపి లోపే యీ నిర్మాణం ప్రారంభ మవుతుందని జిల్లా కలెక్టరు శ్రీ వి. కె. ధర్ చెప్పారు.

విద్యాశాఖవారు స్థలాన్ని జిల్లా క్రీడా మండలికి బదిలీ చేశారు. 50 వేల రూపాయల మేరకు ధన సహాయం కోసం రాష్ట్ర క్రీడా మండలిని కోరారు. రాష్ట్ర అభివృద్ధి ఋణాల నుంచి (ఈ జిల్లాకు చెందినవి) అర్హులు కాని విద్యార్థులకు 64 వేలు యిందుకు వినియోగించడానికి ప్రభుత్వాన్ని అనుమతి కోరడమైంది. మహబూబ్‌నగర్ పురపాలక సంఘం వారు ఇందు నిమిత్తం రూ 1000లు మంజూరు చేశారు.

——:o:——

తిరుమలాయపాలెం పంచాయితీ సమితిలో భూమితనభా ఋణాల పథకం కింద ఎరువుల పంపిణీకి రూ. 75 వేలు '69'—70 లో కేటాయించారు. ప్రతి రైతుకు రూ. 750 లకు మించకుండా మంజూరు చేస్తారు.

ఆంధ్రపత్రిక

తుఫాన్ బాధితులకు సహాయనిధి

మే నెల 16వ తేదీనుంచి 4 రోజులపాటు నెల్లూరు గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరులు, విశాఖపట్నం జిల్లాలు బ్రహ్మాండమైన తుఫానుదెబ్బకు గురియై వర్షాలు పడడం సంభవించి అపారమైన నష్టం వాటిల్లినది. నేలకూలిన పంటలు చేలలోనే దెబ్బతినిపోయాయి. విశేష జననష్టం, పశునష్టం సంభవించింది. ఇళ్లు కూలిపోయినవి. నేలమట్టాలయినవి. నిర్వాసితులైనవారు. తదనంతరం తుఫానులకు బాధ రాష్ట్రాన్ని ఆవరించింది. ఈ బాధితులలోనైనవారికి ఎవరి శాయశక్తిని వారు సహాయం చేయడం మానవీయమైన ధర్మం. ఆందుకుగాను ఆంధ్రపత్రిక తుఫాను బాధితుల సహాయార్థం నిధిని ప్రారంభం చేసింది. బాధలో వున్న వారికి మానవులకు తోచినరీతిని సహాయం చేయడం పుణ్యకార్యం. సకల ఆంధ్ర ప్రజలకూ, యూనివర్సిటీ ప్రజలకూగా ఈ పుణ్యకార్యంలో పాలుపంచుకుని తమ ధర్మాన్ని నిర్వర్తించగలరని మా విశ్వాసం. వచ్చే విరాళాలు సంక్రాంతివారి పేరుతోనే ప్రకటించబడుతుంది. విరాళాల మొత్తాలను ఆంధ్రపత్రిక 7, తంబుచెట్టి వీధి, మద్రాసు—1కి గాని, గాంధీనగరం, విజయవాడ—3కి గాని పంపించవచ్చును.

కిక్కూరు, ద్రవ్యాలు పంపేవారు వాటిపై "ఆంధ్ర స్కూల్స్ రిలీఫ్ ఫండ్" అని వ్రాసి, కేరాఫ్ మేనేజరు, ఆంధ్రపత్రిక అని వ్రాయాలని విజ్ఞప్తి.

25—8—69: విజయవాడ కార్యాలయానికి అందిన విరాళములు :

పద్మశ్రీ ఎస్.టి. రామారావు, అభిరామ సంఘం, నల్గొండ	21—40

క్రీడారంగం:

మద్రాస్, హైదరాబాద్ క్రికెట్ పోటీ డ్రా

మద్రాసు, ఆగస్టు 25: మద్రాసు, హైదరాబాదుల మధ్య ఇక్కడ జరిగిన రంజీట్రోఫీ క్రికెట్ పోటీ నిన్న డ్రాతో ముగిసింది. ఫలితేర్పాటు కురియడం మూలంగా నిన్న లంచ్‌కు ముందే ఆటసాగడానికి వీలు లేకపోయింది.

మద్రాసుజట్టు నిన్న ఉదయం తన రెండవ ఇన్నింగ్స్‌లో ఏడువికెట్లకు 152 పరుగులతో డిక్లేర్ చేసింది. ఆ తర్వాత హైదరాబాద్ రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి 5 వికెట్లకు 186 పరుగులు సాధించింది.

మద్రాసు మొదటి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు, హైదరాబాద్ 95 పరుగులు చేశాయి. హైదరాబాద్ రెండవ ఇన్నింగ్స్‌లో ఆదివ్‌ఆలీ 16, జయంతిలాల్ 5, అజ్బాన్ ఆలీఖాన్ 42, హాష్ 44, సబ్బారెడ్డి 40, ఎం. వి. జోగ్ 4, నాయిడు 18 పరుగులు చేశారు. ఆదనంగా 14 పరుగులు లభించాయి. మద్రాసుకు అయిదు, హైదరాబాద్‌కు 3పాయింట్లు వచ్చాయి.

బందరులో అథెలిటిక్ శిక్షణ శిబిరం

బందరు, ఆగస్టు 25: మొన్న 21 నుంచి ఇక్కడ పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో అథెలిటిక్ శిక్షణ శిబిరం ప్రారంభమయింది.

కృష్ణాజిల్లాలోని యువ క్రీడాకారులకు శాస్త్రీయ పద్ధతులలో శిక్షణ నివ్వడానికి శ్రీ వి. సూర్యనారాయణను ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి నియించింది. ఈ శిబిరం సందర్భంగా ఆగస్టు 27 వ తేదీన బందరులోను, సెప్టెంబర్ 9 న విజయవాడలోను, అటల పోటీలు జరుగుతాయి. వివరములకు జిల్లా విద్యాశాఖాధికారి, బందరుకు వ్రాయాలి.

* * *

కృష్ణాజిల్లా డెయిరీ లిమిటెడ్ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం 31—8—69న విజయవాడలోని సంఘం కార్యాలయం భవనంలో జరుగుతుంది.

—:o:—

ఆంధ్ర ఎం. ఎ., ఎం. కాం. ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 25: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం జూన్ మాసంలో నిర్వహించిన ఎం. ఎ., ఎం. కాం. పరీక్షలలో విజయ అభ్యర్థుల ఎన్నికయ్యారు :

ఎం. ఎ. డిగ్రీపరీక్ష

బ్రాంచి-6 పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్

ప్రీవియస్

547 48 49 50 51 52 53 54 55 56 57 59 61 62 63 66 68 69 71 71—ఎ 72 72—ఎ 73 74 75 76 77

సోషియాలజీ

ఫైనల్

మొదటి తరగతి : 1320 మాత్రమే

రెండవ తరగతి : 1800 01 04 05 07 12

మూడవ తరగతి : 1799 806 08 10 11 13 14 15 16 17 18

బ్రాంచి-7 ఎకనామిక్స్

ఫైనల్

మొదటి తరగతి : 1301 19

రెండవ తరగతి : 212 14 15 16 17 18 19 22 22—ఎ 25 27 28

1294 95 99 300 03 04 06 10 11 12 13 15 16 17 18 22 33 38 43 45 46 58 59 65 68 79 87

మూడవ తరగతి : 211 24

1293 98 308 14 25 31 32 34 35 36 39 44 48 50 52 70 75

గమ్రాంది నెంబర్లుగలఅభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

213 20 21 23 26 29

1296 97 302 05 07 21 24 28 40 47 49 51 54 55 56 57 62 63 72 73 77 78 83 88

బ్రాంచి—7 ఎకనామిక్స్ ఫైనలేతర స్టాట్స్టిక్స్ పరీక్షకు హాజరైన అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

ఎం. కాం డిగ్రీపరీక్ష

ఫైనల్

మొదటి తరగతి : 278

రెండవ తరగతి : 273 75 76 7 82 84 87 88 89 90 92 93 94 95 96

1938 41 43 47 48 49 50 51 52 55 56 60 63 65 67 69 70 71 72 79 82 86 88 89 90 91 96

2002 06 08 09 10 11 13 15 16

మూడవ తరగతి : 271 74 83 85 91

1953 54 64 68 74 75 76 77 78 80 81 84 92 93 94 95 97

2000 04

ఈ క్రింది అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

270 72 77 81 1936 37 39 40 42 44 45 46 57 58 59 61 62 66 73 83 85 87

2005 18

బి. ఫారం డిగ్రీపరీక్ష

పార్టు-I మొదటిసంవత్సరం (నూతన నిబంధనలు)

పూర్తి పరీక్షలో కృతార్థులు : 713 18 21 22 23 24 26 27 31 36 37 39 40

ఇంగ్లీషులో కృతార్థులు : 712 15 17 19 25 28 29 32 33 35 41

గణితం—i లో కృతార్థులు : 712 14 15 17 20 25 29 30 33 35 41

సైన్స్—i లో కృతార్థులు : 714 15 16 19 25 30 32 33 35

జనరల్ కెమిస్ట్రీలో కృతార్థులు : 712 14 19 20 25 28 29 30 32 41

బాటనీలో కృతార్థులు : 712 14 15 16 19 28 29 30 32 33

జాలజీలో కృతార్థులు : 712 14 15 19 20 25 28 29 32 33 41

నర్సుమిక్స్ ప్రాక్టికల్‌లో కృతార్థులు 712 14 15 16 19 20 25 28 29 30 32 33 35 41

734 738 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

(పాత నిబంధనలు)

పూర్తిపరీక్షలో కృతార్థులు : ఎవ్వరూ లేరు.

ఇంగ్లీషు—iలో కృతార్థులు : ఎవ్వరూ లేరు.

ఫిజిక్సులో కృతార్థులు : ఎవ్వరూ లేరు.

కెమిస్ట్రీలో కృతార్థులు : 742 43

బాటనీలో కృతార్థులు : 742 44

జాలజీలో కృతార్థులు : ఎవ్వరూ లేరు.

రెండవ సంవత్సరం

పూర్తిపరీక్షలో కృతార్థులు : 747 48 49 51 52 54 55 58 59 60 64 65 68 70

ఇంగ్లీషు—ii లో కృతార్థులు : 744 50 56 57 61 62 63 66 67 69

గణితంలో కృతార్థులు : 744 50 56 57 61 62 66 69

ఫిజిక్స్‌లో కృతార్థులు : 756 57 61 62 63 66 69

ఫిజియాలజీ మొదలైనవాటిలో కృతార్థులు : 744 50 67

745 46 53 71 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

మూడవ సంవత్సరం

పూర్తిపరీక్షలో కృతార్థులు : 772 73 75 76 77 78 79 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 97 98 99 800

పెథాలజీలో కృతార్థులు ఎవ్వరూ లేరు.

ఎకనామిక్స్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో కృతార్థులు : 780 96 801 02

774 నెంబరుగల అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటిస్తారు.

ఎం. ఎ సి. డిగ్రీపరీక్ష

బ్రాంచి-5 జియోలజీ

ప్రీవియస్

256 57 58 59 60 61

255—ఎ నెంబరుగల అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటిస్తారు.

ఫైనల్

మొదటి తరగతి : 440 41

రెండవ తరగతి : 442 43

ఎం.ఎస్‌సి.(టెక్) డిగ్రీపరీక్ష

జియోఫిజిక్స్

పార్టు - II ఫైనల్

మొదటి తరగతి : 631 32 33 34 35 36 37 39 40 42 43 46 47

రెండవ తరగతి : 638 41 44 630 45 48 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

అప్లైడ్ ఫిజిక్స్

పార్టు - I (పాతనిబంధనలు)

రెండవ సంవత్సరం

పూర్తిపరీక్షలో కృతార్థులు : 534 35 38 39 41 43 44 46 47 49 52

లిఖిత భాగంలో కృతార్థులు : 559 69 70 73

ప్రాక్టికల్ భాగంలో కృతార్థులు : 536 37 40 42 48 50 51 54 55 65 66 67 63

561 73 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

పూర్తి పరీక్ష

(i, ii పార్టులు)

డిస్టింక్షన్‌లో మొదటి తరగతి : ఎవ్వరూ లేరు.

మొదటి తరగతి : 559 70 75 78 79 81 83 85 86 87

రెండవ తరగతి : 580 82 84

పార్టు ii చివరి సంవత్సరం

మాత్రమే

పూర్తిపరీక్షలో కృతార్థులు : 565 66 67 68 71 72 74 76 77

లిఖిత భాగంలో కృతార్థులు: ఎవ్వరూ లేరు.

ప్రాక్టికల్ భాగంలో కృతార్థులు : ఎవ్వరూ లేరు.

561 73 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.



భారత న్యాయవాద రాష్ట్రపతిగా ఎన్నికయినందుకు అభినందించడానికి వచ్చిన అతిథి ప్రజానీకానికి శ్రీ వి. వి. గిరి "ఎ" విజయ సంకేతాన్ని చూపించినప్పుడు తీసిన ఫోటో. శ్రీ గిరి ప్రక్కన శ్రీమతి సరస్వతీబాయ్ గిరి వున్నారు.

వ్యవసాయోపయోగాలకు విద్యుత్ రేట్లు తగ్గింపు ప్రతిపాదన

లోక్‌సభలో మంత్రి డాక్టర్ రావు తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 25: వ్యవసాయోపయోగాలకు వినియోగించే విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించాలన్న కోర్కెను కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తిరస్కరించారు.

శ్రీ సురాజభాన్ (స్వతంత్ర) డాక్టర్ రావు సమాధానమిస్తూ, చాలా విద్యుచ్ఛక్తి బోర్డులు నష్టంలో నడుస్తున్నవని, ఆ నష్టం భర్తీ కావాలంటే విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించడం సాధ్యం కాదని అన్నారు.

నాల్గవ ప్రణాళికలో 12 లక్షల పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి సమకూర్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి వివరించారు.

—:o:—

యు. పి. లో మంత్రివర్గం మార్పు

పదహారు మంది

కాన్పూరు, ఆగస్టు 25: ఉత్తరప్రదేశ్‌లో శ్రీ చరణసింగ్ ముఖ్యమంత్రిగా, ఆయన నాయకత్వాన ఉన్న భారతీయ క్రాంతిదళ్‌లో రాజీ విషయమైన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వర్గంవారు తమతో మాట్లాడుతున్నారనే వార్తలను మాజీ మంత్రి, బి.కె.డి. నాయకుడు శ్రీ శ్యామలాల్ యాదవ్ ఖండించారు.

బి.కె.డి. తన విధానాలకు కట్టుబడి ఉందని, కాంగ్రెస్ మంత్రివర్గాన్ని పతనం చేయడం ద్వారానే దాని లక్ష్యాలు సాధించడం సుసాధ్యం కాగలదని అన్నారు.

మధ్యప్రదేశ్‌లో పరిస్థితి

భోపాల్, ఆగస్టు 25: మధ్యప్రదేశ్‌లో కనీసం 80 మంది కాంగ్రెసు శాసన సభ్యులు పార్టీ ఆదేశాన్ని తిక్కరించి రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ గిరికి ఓటు చేశారని తెలుస్తున్నది.

రీతికదారుల నాయకుడు మాజీ—ముఖ్య మంత్రి శ్రీ డి.పి. మిశ్రా, ప్రస్తుత ముఖ్య మంత్రి శ్రీ శుక్లాకు, రాష్ట్రంలో సమైక్యతతో ప్రధానమంత్రిని బలపరచవలసిన అవసరతను నొక్కి వక్కాణించారని చెబుతున్నారు.

శ్రీ డి.పి. మిశ్రా నాయకత్వాన ఉన్న ప్రదేశ్ కాంగ్రెస్ పూర్తిగా ప్రధాని వెంట ఉండడం, ఎ.ఐ.సి.సి. ప్రత్యేక సమావేశంలో ప్రధాని వర్గాన్ని బలపరచడం తథ్యమని అంటున్నారు.

పోతే పూర్తిలో సంయుక్త విధాయకుల దళ్ మంత్రివర్గం పతనమైనప్పుడు, కాంగ్రెసులో చేరిన మాజీ—ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్‌సింగ్, ఆయన అనుచరులైన 15 మంది సభ్యుల దౌత్యయాత్రమంత్రి శ్రీ జగన్ విధానాలను సమర్థించగలరని చెబుతున్నారు.

"ఎడ్ సిండికేట్"

త్రివేంద్రం, ఆగస్టు 25 — కేరళలో యునైటెడ్ ఫ్రంట్ ప్రకటించిన విధానాలను వ్యతిరేకించే "సిండికేట్" ఒకటి మార్క్సిస్టుపార్టీలో ఉన్నదని కేరళ మాజీమంత్రి కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కుమారన్ చెప్పారు. ఈ సిండికేట్‌కు అధిపతులు "పెట్టి, ఫ్రంట్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాజ్యాంగబద్ధమైనదేనా మార్క్సిస్టు పార్టీ పాలిట్‌బ్యూరో, అయిన విజ్ఞప్తి చేశారు. రాజీకి రావడం కోసం ఫ్రంట్ రాష్ట్ర ప్రజలకు యిచ్చిన వాగ్దానానికి రాము రిపోకూలిన్న దలచుకోలేదన్నారు. రాష్ట్రంలో విద్యుత్కరణ పథకాలను ఏర్పాటు చేయగలమని ఫ్రంట్ హామీ ఇచ్చింది.

—:o:—

రాష్ట్రపతితో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 25: భారత రాష్ట్రపతిగా శ్రీ వి. వి. గిరి ప్రమాణం స్వీకరించిన వెంటనే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆయనను కలుసుకున్నారు.

ప్రభుత్వం తరఫున కొత్త రాష్ట్రపతిని ప్రధాని కలుసుకునే ఆచారం ప్రకారం యిది జరిగింది. (యు. ఎస్. ఐ)

పశ్చిమ బెంగాల్‌లో 50 వేల వాలెంటీర్లతో మార్క్సిస్టు దళం

రాష్ట్ర అతివాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ప్రమోద్ దాస్‌గుప్త ప్రకటన

కలకత్తా, ఆగస్టు 25: పశ్చిమ బెంగాల్‌లో 50 వేల స్వచ్ఛంద సేవా దళాన్ని ఏర్పాటు చేయాలని మార్క్సిస్టు పార్టీ నిర్ణయించినట్లు పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ప్రమోద్‌దాస్ గుప్తా నిన్న వెల్లడించారు.

ఇంతవరకు 22 వేల స్వచ్ఛంద సేవకులకు శిక్షణ ఇచ్చినట్లుకూడా ఆయన తెలిపారు.

పట్టణాలలోను పల్లెలలోను ప్రజాభిప్రాయాలను బలపరచి వాటితో సహకరించుటయే ఈ దళం లక్ష్యం అనికూడా ఒక విలేకరుల గోష్ఠిలో ఆయన అన్నారు.

ఈ దళం రాష్ట్రంలో సోదరుల బలగానికి సతతా ఉంటుందన్న విషయాలను ఆయన ఖండించారు. (యు.ఎస్.ఐ.)

—:o:—

ఆంధ్రతో సహా ఆరు రాష్ట్రాల పటాలు

సమితి సహాయంతో త్వరలో కార్యక్రమం అమలు

హైదరాబాద్, ఆగస్టు 25 అన్యాక్రాంత సమితి ప్రత్యేకనిధి సహాయంతో ఇక్కడ ఏర్పాటు చేస్తున్న "సర్వేయింగ్, మ్యాపింగ్ కేంద్రం"వారు అక్టోబర్ నుంచి ఆంధ్ర ప్రదేశ్, గోవా, రాజస్థాన్, మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్‌లలో సమగ్రాలదారుల భవనాల స్వరూపాన్ని గురించి పటాలు తయారుచేయడం ప్రారంభిస్తారు.

కేంద్రం మేనేజర్ శ్రీ ఎస్. ఇ. లాండ్ లిస్ యు. ఎస్. ఐ. సర్వీసులో మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేంద్రంలో 18 మాసాల పాటు పని చాలా రద్దీగా వుంటుందన్నారు. భవనాల పటాలను తయారు చేయడంలోను, సర్వేచేయడంలోను, నివేదికలు సమకూర్చడంలోను, బ్రిటిష్, ఫిలిప్పీన్స్ నుంచి ఇంజనీర్లు వస్తారు. వారు ఇక్కడ సర్వేపనులు, పటాల తయారీకి సంబంధించిన పథకాలను రూపొందిస్తారు.

విమానాలద్వారా ఫోటోలు తీయడంలో ప్రారంభమయ్యే కార్యక్రమం యాభయ్యవ భవనాల పటాలను తయారు చేయడంలో పూర్తి అవుతుంది. ఇందుకు ఏర్పడ్డారం పడుతుంది. వచ్చే ఏడాది ఆఖరుకు పటాలు సిద్ధమవుతాయి.

భారత సర్వేసంస్థ సమితి ప్రత్యేకనిధి నాకి మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ కార్యక్రమం అమలు జరుగుతోంది. యంత్రాలు, ఇతర సాధన సంపత్తి అంతా ఇక్కడకు వచ్చేసింది. దేశపటాలను చిత్రించే యంత్రాలు ఇప్పటికే పని ప్రారంభిస్తుంది. ఈ పథకం సందర్భంగా సర్వేలు మరి, దేశపటాల రచనలోను ఒక శిక్షణకేంద్రాన్ని కూడా ఇక్కడ నడుపుతున్నారు.

కాంగ్రెసు విచ్ఛిత్తి నివారణకు ముఖ్యమంత్రులతో ఇందిరాగాంధి చర్చలు

శ్రీమతి గాంధితో ఎస్. నిజలింగప్ప చర్చలు ఉభయ వర్గాలమధ్య రాజీకి ఆస్కారం లేని స్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 25: నేడు జరుగుతున్న కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరయ్యేందుకు పలువురు ముఖ్యమంత్రులు కాంగ్రెసు పార్టీని విచ్ఛిన్నం కావించి రాజీపడేందుకు తుది ప్రయత్నాలు చేస్తున్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి ముఖ్యమంత్రి శ్రీ హరిహరేశ్వరసింహాలీయా ఇప్పుడు ఈ కోవలో చేరారు.

శ్రీ సుఖాడియా ఇప్పుడు పట్టిన వెంటనే శ్రీ నిజలింగప్ప, శ్రీ సి.బి. గుప్తాలతో చర్చలు జరిపారు.

అయితే వారి కృషి ఫలించిన సూచనలు ఇంతవరకు కనిపించలేదు.

శ్రీమతి గాంధి ప్రత్యర్థులు క్రమశిక్షణ చర్య తీసుకోవాలన్న తమ వాదాన్ని పునరుద్ఘాటించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిని "ఇష్టానుసారం పిందినట్లయితే" ఎంత కాలం అనుభవించవలసివస్తోంది కార్యవర్గం నిర్ణయించాలని వారు అన్నారు.

ఇది ఇలా ఉండగా పార్టీ సిద్ధాంతాలను, కార్యక్రమాలను, విధానాలను త్రోసివుచ్చి, సమైక్యతకు లేదా రాజీకి తాము సంసిద్ధంగా లేమని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నిన్న రాత్రి ప్రకటన చేశారు.

ఉభయ వర్గాల మధ్య ప్రధానమైన అనుసంధాన కర్తగా కనిపిస్తున్న శ్రీ జగన్ నిన్నరాత్రి శ్రీమతి గాంధిని కలుసుకున్నారు. అంతకుముందు ఆయన శ్రీ సుఖాడియా, శ్రీ వీరేంద్రదేశాయితో సమాలోచనలు జరిపారు.

సంజాయిషీ తాకీదులు అందజేయబడిన ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు శ్రీయుతులు కమలాపతిత్రిపాఠీ, ఎ.పి. శర్మ, బ్రిజ్‌సింగ్ రాదూ అదుపరించవలసిన వైఖరిని గూర్చి చర్చించారు.

అనంతరం శ్రీ త్రిపాఠీ శ్రీమతి గాంధితో సమాలోచనలు జరిపారు.

మరో 48 మంది పార్లమెంటు సభ్యులు శ్రీమతి గాంధి నాయకత్వం పట్ల సంపూర్ణమైన విశ్వాసం ప్రకటించారని శ్రీ ఎ.వి. శర్మ పత్రికా విలేకరులకు తెలిపారు. మొన్న 248 ఎం.పి. లు శ్రీమతి గాంధి పట్ల విశ్వాసం ప్రకటించినట్లు వార్తలు అందాయి.

శ్రీయుతులు ఫక్రుద్దీన్ అలీ, జి.ఎల్. నందా కూడా ప్రధానమంత్రిని కలుసుకున్నారు.

క్రమశిక్షణను అమలు జరపడం, పార్టీలో సీనియర్ నాయకులు అయినందున శ్రీ మొరార్జీ దేశాయిని తిరిగి మంత్రివర్గంలోకి తీసుకునే సమస్య ప్రస్తావనకు రాలేదు.

ధర్నా చేసిన ఇద్దరు విద్యార్థులు అరెస్టు

అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యాలయం ఎదుట "ధర్నా" చేయాలనుకున్న ఢిల్లీ విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర శాఖకు చెందిన ఇద్దరు విద్యార్థులను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

ప్రధానమంత్రి పైన, రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా వోటింగ్ స్వేచ్ఛ కోరినవారిపైన ఎలాంటి చర్య తీసుకోవాలని ఆ విద్యార్థులు కోరారు.

లెనిన్‌నుంచి మిల్లుల మినహాయింపు

పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు ఉత్తర్వు

ఏలూరు, ఆగస్టు 25: మిల్లర్ల దగ్గర వున్న సరుకును గడ్డు వేళల్లో స్థానిక వినియోగానికి వినియోగం చేయడానికి వీలుగా, మొదటి సంవత్సరం నిల్వల విషయంలో జిల్లాలోని బియ్యం మిల్లులను (పూర్వపు మిల్లులజట్టు) 80 శాతం లెవీకింద మినహాయిస్తూ, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ ఉత్తర్వు జారీచేశారు. ఇది 19 వ తేదీనుంచి అమలులోనికి వస్తుంది.

—:o:—

రుమేనియాతో సిరియా దౌత్య సంబంధాలు రద్దు

డెమాస్కస్, ఆగస్టు 25: సిరియా నేడు రుమేనియాలో దౌత్య సంబంధాలు త్రెంచుకున్నది.

ఇజ్రేలోలో రాయబారి స్థాయిలో దౌత్య సంబంధాలు నెరపుకోవాలని రుమేనియా ప్రభుత్వం ఇటీవల నిర్ణయించుకున్నందుకు నిరసనగా సిరియా ప్రభుత్వం పై చర్య తీసుకున్నది.



టెక్స్‌మో

చెలుకగడ యంత్రము



టెక్స్‌మో ఇండస్ట్రీస్

మేట్టుపాళయం రోడ్డు, కోయంబత్తూరు-2

బ్రాంచి:

మద్రాసు, మదురై, సేలం, సికంద్రాబాద్, తిరుచ్చి, విజయవాడ

VSK-TI-132-TE

రిజర్వు బ్యాంకులో వ్యవసాయ పరపతి బోర్డు

సమీక్ష సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 25: రిజర్వు బ్యాంకులో వ్యవసాయ పరపతి బోర్డును ఏర్పాటు చేయాలని అఖిలభారత గ్రామీణ పరపతి సమీక్షా సంఘం సిఫార్సు చేసింది.

రిజర్వు బ్యాంకు గవర్నర్ నిదుగుంచిన ఈ సంఘం గత నెలలో తన నివేదిక సమర్పించింది.

దేశంలో పెద్ద జిల్లాలను ఎన్నిక చేసి ప్రతి జిల్లాలోను ఒక చిన్న రైతుల అభివృద్ధి ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, మౌలిక బడిన ప్రాంతాలు వ్యవసాయక శక్తి కలిగినవే గనుక గ్రామీణ విద్యుద్దీకరణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం సూచించింది.

చిన్న రైతుల అభివృద్ధి సంస్థ, గ్రామీణ విద్యుద్దీకరణ కార్పొరేషన్, వ్యవసాయక రీసైనాన్స్ కార్పొరేషన్‌లను గురించి సిఫార్సులు అమలు జరుగుతున్నదని అధికార వర్గాలు తెలియజేస్తున్నవి. (యు.ఎస్.ఐ.)

కాలినడకన భారతయాత్ర

బెంగాలీ యువకుడు విశ్వనాథ్ సాహసం

విజయవాడ, ఆగస్టు 25: కలకత్తా పారిశ్రామిక సంస్థ ఒకదానిలో కార్మికునిగా పనిచేసే 23 సంవత్సరాల యువకుడు శ్రీ విశ్వనాథ్ ఉత్సాహంతో ఈ సుదీర్ఘ భారతదేశాన్ని కాలినడకన పోలు చూసి తిరిగి స్వగ్రామం చేరుకోవాలనుకున్నారు. ఏప్రిల్ 20వ తేదీన కలకత్తానుంచి బయలుదేరిన ఈ యువకుడు 3870 మైళ్ల దూరం నడచి విజయవాడ చేరుకున్నాడు. ఇంతవరకు బీహార్, యు.పి., హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మైసూరు, మద్రాస్ రాష్ట్రాలు దాటి ఆంధ్ర ప్రదేశంలో విశ్వనాథ్ రోజుకు 40 మైళ్లదాకా నడువగలనని చెబుతున్నాడు.

పొట్టిగా దృఢంగా ఉన్న ఆ యువకుడు 52 పౌండ్స్' అని, తన కూడా 10 కిలోల బరువైన సామగ్రిని మోస్తూ మోసుకు తిరుగుతున్నానని నవ్వుతూ అన్నాడు. రత పాడ యాత్రికులకు ఇచ్చే ఏర్పాటుగా తనకి కలకత్తా చేరుకుంటానని చెప్పాడు.

—:o:—

సైనిక తపాలాఫీసులలో అమ్మకం చేసే వస్తువులు

రు. 500 వరకు పరిమితి పెంచాలని నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 25: సైనిక తపాలాఫీసులద్వారా సేవచేసే వస్తువుల విలువ గరిష్ఠ పరిమితి 250 నుంచి 500 రూపాయలకు పెంచాలని 1 నుంచి పెంచాలని తంతితపాలా శాఖ నిర్ణయించింది. (యు. ఎస్. ఐ)

—:o:—

విద్యార్థి నాయకుడు బి. పుల్లారెడ్డి అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 25: విద్యార్థి నాయకుడు బి. పుల్లారెడ్డిని గురువారం నిరోధక నిర్బంధ ఆదేశం చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించారు.

విజయవాడలో పసూతి కేంద్ర భవనం

రెడ్‌క్రాస్ ఆవరణలో

సబ్‌కలెక్టర్ చే శంకుస్థాపన

విజయవాడ, ఆగస్టు 25: 50 వేల రూపాయల ఖర్చుతో నిర్మించబడే 10 పడకల ప్రసూతి కేంద్రానికి యూనిసెఫ్ ఉదయం యిక్కడ 'రెడ్‌క్రాస్' ఆవరణలో సబ్‌కలెక్టరు శ్రీ టి. నాగభూషణం శంకుస్థాపన చేశారు. జిల్లాకలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించి ఇటువంటి కృషిని ప్రశంసించి సంఘ సభ్యులను అభినందించారు.

కార్యదర్శి శ్రీ కపిల చినవెంకటరావు రెడ్‌క్రాస్ చరిత్రను సమీక్షిస్తూ, 1939 లో మచిలీపట్టణం జిల్లాబ్రాంచికి ఉపశాఖగా ప్రారంభమయిన విజయవాడ రెడ్‌క్రాస్ చరిత్ర ఒడుదుడుకులుగా వుండి, యిప్పుడు సుస్థిరంగా ఏర్పడిందన్నారు.

1947 లో 15 సెంట్ల స్థలం యివ్వబడిందని, దానికి ప్రాకారం నిర్మింపబడిందని, కాని 1965 లో పరిశ్రమల శాఖకు బదిలీ చేసేటు ప్రతిపాదన చేయబడిందని విశదం చేశారు. అయితే అప్పటి సబ్‌కలెక్టరు శ్రీ కుప్పుస్వామి అప్పటి కలెక్టర్ జయకర్‌జాన్‌సన్ పూర్తి మద్దతుతో ఆ ప్రతిపాదనను ఎదుర్కొని స్థలాన్ని రెడ్‌క్రాస్‌సంస్థకే దక్కించారని విశదీంచారు.

గవర్నరు త్రివేది చేత 1956 లో శంకుస్థాపన చేయబడ్డ మాతాశిశు సంక్షేమభవనం 1958 లో అప్పటి గవర్నర్ సతీమణి శ్రీమతి లలితా సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారన్నారు.

ఒక ప్రసూతి కేంద్ర భవనానికి 13 వేల రూపాయలు దాతలనుండి విరాళాలు వసూలు చేయబడ్డాయని 'గిల్డు ఆఫ్ సర్వీస్' వారు ప్రభుత్వానికి సమర్పించిన రు. 30,000 చివరకు రెడ్‌క్రాస్ సంస్థానికి దక్కిందని వివరం చేశారు.

ఇప్పుడు యూ ప్రసూతి కేంద్రంలో అర్హతగల సిబ్బంది అవసరం అని, అందుకు యూ సంస్థ స్వయంపోషకంగా వుండటానికి యూ భవనానికి దుర్బు వ్యాపారానికి పనికి వచ్చేట్టు గదులు కట్టించి అద్దెకివ్వాలని సంకల్పమని తెలియజేశారు.

అనుభవజ్ఞులైన శ్రీ ముక్కామల నాగభూషణం శ్రమదానంచేసి యూ భవనిర్మాణం చేస్తామని ముందుకు వచ్చినందుకు వారికి తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

రాజమండ్రి సెంట్రల్ జైలులో ఆత్మహత్య

రాజమండ్రి, ఆగస్టు 25: రాజమండ్రి సెంట్రల్ జైలులో ఖైదీ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ ఖైదీ పేరు కొత్తపల్లి సత్యనారాయణ. ఇతడు ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు ఆరు సంవత్సరాల శిక్ష అనుభవిస్తున్నాడు. ఇతడు ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు తెలియలేదు. (యు.ఎస్.ఐ.)